# ఆర్గాన్ న్యూస్

VOICE OF DEMOCRACY

తెలుగు దినపత్రిక

సంపుటి :17 సంచిక :94 ఖమ్మం, తెలంగాణ శనివారం 19.04.2025 పేజీలు :12, వెల : 2/-

Circulating to : Hyderabad, Khammam, Warangal, Nalgonda, Karimnagar, Adilabad, Medak and Mahabubnagar



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి "ఆర్గాన్ న్యూస్" ఛానల్, దినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని నియోజకవర్గాల నుంచి రిపోర్టర్లు కావలెను.



పూర్తి వివరాలకు సంప్రదించండి

98481 56178




10

భగవద్గీత, నాట్యశాస్త్రానికి

## అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ



03

బిఆర్ఎస్ రజతోత్సవ సభలో

## మహిళలకు పెద్దపీట

ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్



# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

## హైదరాబాద్‌లో రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

- రూ.562 కోట్లతో రుద్రారంలో 'తోషిబా' కొత్త ఫ్యాక్టరీ
- ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందాలు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టుబడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది.

మిగతా 2 లో

మజ్లిస్ పార్టీ ఉచ్చులో

## కాంగ్రెస్, బిఆర్ఎస్

- మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా
- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి

03



హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్, భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీలు ప్రజలకు చెప్పాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో భాజపాను ఓడించి మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్, భారాసలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం మూడు పార్టీలు కలసి పనిచేస్తున్నాయన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల భాజపా సన్నాహక సమావేశాన్ని శుక్రవారం బేగంపేటలోని హరిత ప్లాజాలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు మాక్ పోలింగ్ నిర్వహించారు.

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం



03




భూభారతితో

# సమస్యలకు చెక్

- ధరణితో ఇష్టారీతిన భూ బదలాయింపులు
- పైసా ఖర్చు లేకుండా భూభారతిలో ఫిర్యాదులు
- తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం
- ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు
- వెంకటాపూర్‌లో అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

**ములుగు, ఆర్గాన్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్మమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు.


మిగతా 3 లో



10

ఎలాన్ మస్క్‌తో

## ప్రధాని మోదీ ఫోన్ కాల్



10

బాదంతో భారతీయులకు

## ఎంతో మేలు

ట్రైన్‌లో అత్యాచారం

## ఘటన.. ఉత్తిదే

యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు



04



02

సోనియా, రాహుల్

## చట్టాలకు అతీతులా?

కేంద్ర మంత్రి బండి సంజయ్



03

## రేవంత్ సర్కార్ ఉంటుందో.. ఊడుతుందో!

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు



కంచ గచ్చిబౌలి భూ అక్రమాలపై

## విచారణ చేయించండి

\- కెటిఆర్

02

హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో

## భారీ వర్షం

- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు.. ట్రాఫిక్‌కు అంతరాయం



03

గుడ్డెందొడ్డి జలాశయం సామర్థ్యం

## 10 టీఎంసీలకు పెంపు

- సర్వే చేపట్టాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం
- భూత్పూర్, సంగంబండ పునరావాసంపైనా సమీక్ష

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పరిధి గుడ్డెందొడ్డి జలాశయం నిల్వ సామర్థ్యం 10 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. జూరాల జలాశయం నిల్వ సామర్థ్యం తగ్గిన పరిస్థితుల్లో.. గుడ్డెందొడ్డి జలాశయం సామర్థ్యం పెంచితే..అక్కణ్నుంచి నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గానికి నీటిని అందించేందుకు వీలుంటుందని ఆ ప్రాంతం ప్రజలు ఎప్పట్నుంచో కోరుతున్నారు.



02



02

జేఈఈ (మెయిన్) సెషన్-2

## ఫైనల్ కీ విడుదల

## సోనియా, రాహుల్ చట్టాలకు అతీతులా?

### కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మాకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్ళాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ది పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మతస్థుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్–ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

### రెవెన్యూ మంత్రి పొంగులేటి హెచ్చరిక



**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో అవకతవకలకు పాల్పడే ఎలాంటి వారినైనా ఉపేక్షించమని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.... ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బేస్ మెంట్ నిర్మాణం పూర్తి కాకుండానే తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన బిల్ కలెక్టర్ జగదీష్ పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేయగా.. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్ ను విధుల నుంచి తొలగించారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 18 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారనే తప్పుడు సమాచారాన్ని ఆన్‌లైన్ లో నమోదు చేశారని, దీనిపై సంబంధిత బిల్ కలెక్టర్ కు మెమో జారీ చేయగా పొరపాటు–న ఈ సమాచారాన్ని అప్ లోడ్ చేయడం అయిందని సంజా యిషి ఇవ్వడంతో ఆ బిల్ కలెక్టర్ ను ఉద్యోగాన్ని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు– జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అలసత్వం వహించే ఎంతటి వారినైనా సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## గుడ్డెందొడ్డి జలాశయం సామర్థ్యం 10 టీఎంసీలకు పెంపు

- సర్వే చేపట్టాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం
- భూత్పూర్, సంగంబండ పునరావాసంపైనా సమీక్ష



**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పరిధి గుడ్డెందొడ్డి జలాశయం నిల్వ సామర్థ్యం 10 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. జూరాల జలాశయం నిల్వ సామర్థ్యం తగ్గిన పరిస్థితుల్లో..గుడ్డెందొడ్డి జలాశయం సామ–ర్థ్యం పెంచితే..అక్కణ్నుంచి నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గానికి నీటిని అందించేందుకు వీలుంటుందని ఆ ప్రాంతం ప్రజలు ఎప్పట్నుంచో కోరుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మక్తల్ నియోజకవర్గ సాగునీటి సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్‌కుమార్, ఇతర ఇంజినీర్లతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్షించారు. ప్రస్తుతం ఈ జలాశయం సామర్థ్యం ఒక టీఎంసీ అని, సాగునీటి అవసరాల దృష్ట్యా సామర్థ్యం పెంచే లక్ష్యంతో గతంలో సర్వేకు ప్రతిపాదనలు పంపగా.. అనుమతి రాలేదని ఇంజినీర్లు మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి జలాశయం విస్తరణకు సర్వే చేపట్టి.. డీపీఆర్ రూపొందించాలని ఆదేశించారు. అలాగే భూత్పూరు, సంగంబండ జలాశయాల కింద పునరావాసం, పరిహారం సమస్యలను ఎమ్మెల్యే మంత్రికి వివరించగా.. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని ముఖ్య కార్యదర్శికి మంత్రి ఆదేశాలిచ్చారు. జూరాల ఎడమ కాలువ కింద సాగునీరు అందడం లేదని, చిన్న తరహా ఎత్తిపోతల పథకాల మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేయగా..సమస్య పరిష్కారానికి మంత్రి భరోసా ఇచ్చారు.

**30న ఎన్డీఎస్ఏ అధికారులతో భేటీ**

ఈ నెల 30న జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్డీఎస్ఏ) అధికారులతో నీటిపారుదల శాఖ అధికారులు భేటీ కానున్నట్లు తెలిసింది. 29న ఎన్డీఎస్ఏ అధికారుల బృందం శ్రీశైలం జలాశయం పరిశీలనకు వస్తోంది. జలాశయం దిగువన ఏర్పడిన గొయ్యితోపాటు ఆనకట్ట భద్రతను ఆ సంస్థకు చెందిన నిపుణులు, ఇంజినీర్లు పరిశీలించనున్నారు. ఆ మరుసటి రోజు హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ఎన్డీఎస్ఏ బృందంతో సమావేశం అవుతారని సమాచారం. కుంగిన మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ చర్యలు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటి నిల్వలకు అవకాశాలపై ఈ సందర్భంగా చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లో నిర్మించబోయే 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తిమంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ హౌజింగ్ సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్‌ను నిర్మిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను ఉపయోగిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ(ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళీకృత పారిశ్రామిక విధానాలు.. పెట్టుబడులను భారీగా ఆకర్షించడంలో దోహదపడుతున్నాయని అన్నారు. "నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుంది. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉంటుంటారు.. ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుంది. ఏడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిలిమాన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో.. ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందం నిలిచింది. ఈ ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడింది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ తోషిబా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా(టీటీడీఐ) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదు–ర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్(జీఐఎస్) తయారీ



సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్‌కు రూ.562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ.. ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, టీటీడీఐ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో మరిన్ని పెట్టుబడులకు కొత్త ఉత్సాహమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయని టీటీడీఐ ఛైర్మన్ హిరోషి ఫురుటా అన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తోందని, ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

**మూసీ ప్రాజెక్ట్‌పై వీడియోల ప్రదర్శన**

ఇండియా–జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో.. తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల ను వివరించింది. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీగా హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను జయేశ్ రంజన్ వివరించారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జపాన్‌లో భారత రాయబారి సిబీ జార్జ్.. భారత్–జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జెట్రో) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ ప్రతినిధి బృం దం.. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రైజింగ్ తెలంగాణ ప్రతినిధి బృందం శుక్రవారం జపాన్‌లోని టోక్యో వాటర్ ఫ్రంట్‌ను సందర్శించింది. టోక్యో మహానగరం మధ్య నుంచి పారే దీన్ని.. 'సుమిదా రివర్ ఫ్రంట్'గా అభివృద్ధి చేసిన తర్వాత పర్యాటకు లను విశేషంగా ఆకర్షిస్తోంది. టోక్యో నగరం మధ్యన జల రవాణాకు అనుగుణంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడం, సుమిదా నది పక్క నుంచి పొడవాటి ఫ్లైఓవర్, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు.. ఇతర మౌలిక సదుపాయాలు టోక్యో నగర రూపురేఖలను మార్చిన తీరును( ఈ ప్రతినిధి బృందం పరిశీలించింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ రివర్ ఫ్రంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో ఈ అంశంపై స్పందించారు. "అందమైన, ఆహ్లాదమైన, స్వచ్ఛమైన జీవన ప్రమాణాలతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంలో.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుది కీలక పాత్ర. దాని కోసమే నా తాపత్రయం" అని పేర్కొన్నారు.


## అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో వెనకబడ్డాం

### చేవెళ్ల, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల సమీక్షలో మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రచారంలో వెనకబడ్డామని, క్షేత్రస్థాయిలో విస్తృతంగా తిరిగి అందరికీ చెప్పాలని తెలంగాణ ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. శుక్రవారం గాంధీభవన్‌లో చేవెళ్ల, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, విష్ణునాథ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, మాజీ మంత్రి గీతారెడ్డి, ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నాయకులతో మాట్లాడారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల మనోగతం ఎలా ఉందని ఆరా తీశారు. ఎక్కడైనా నాయకుల మధ్య విభేదాలుంటే అందుకు కారణాలేంటని అడిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'కొత్తగా చేరే వారికి విలువనిస్తూనే ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పదవుల్లో, ఇతరత్రా గుర్తింపు కల్పించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అందేలా చొరవ తీసుకోవాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు అందరూ గట్టిగా కృషి చేయాలి' అని దిశానిర్దేశం చేశారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 'నాయకులు, కార్యకర్తలు ఎవరైనా పార్టీ గీత దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాల్లో అందరూ తప్పనిసరిగా పాల్గొనాలి. ప్రతి పల్లెల్లో ప్రతి తలుపు తట్టి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. పాత, కొత్త నాయకుల మధ్య ఏమైనా విభేదాలుంటే పిలిచి మాట్లాడి పరిష్కరిస్తాం' అని తెలిపారు.

## జేఈఈ (మెయిన్) సెషన్-2 ఫైనల్ కీ విడుదల




**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్:** జేఈఈ (మెయిన్) సెషన్– 2 పరీక్షల తుది కీ మళ్లీ విడుదలైంది. తొలుత గురువారమే జేఈఈ (మెయిన్) రెండో సెషన్ పేపర్ –1కు సంబంధించిన తుది కీని జాతీయ పరీక్షల మండలి చేసినప్పటికీ.. కొద్దిగంటల్లోనే తొలగించింది. ఇందుకు కారణమేంటో తెలపకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి గురైన విషయం తెలిసిందే. దీంతో ఎన్‌టీఏ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. తాజాగా శుక్రవారం మధ్యాహ్నం మరోసారి తుది కీని విడుదల చేసిన ఎన్‌టీఏ.. ఫిజిక్స్‌లో రెండు ప్రశ్నలను (ఐడీలు: 347577562, 347577939) విరమించుకున్నట్లు పేర్కొంది. మరోవైపు, జేఈఈ మెయిన్ పరీక్షల షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రకారం ఏప్రిల్ 17 నాటికి ఫలితాలు విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ.. నిర్ణీత గడువులోగా రిజల్ట్స్ ఇవ్వడంలోనూ విఫలమైందంటూ విమర్శలు వస్తున్నాయి. దీంతో శుక్రవారం ఉదయం స్పందించిన ఎన్‌టీఏ.. శనివారం లోగా ఫలితాలు విడుదల చేయనున్నట్లు 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. అలాగే, ఈ మధ్యాహ్నం 2గంటల కల్లా తుది కీ విడుదల చేస్తామని ప్రకటించడంతో విద్యార్థులు ఎదురుచూశారు. అయితే, తుది కీని సైతం చెప్పిన సమయం కన్నా గంటకు పైగా ఆలస్యంగా విడుదల చేయడంతో ఎన్టీఏ అధికారుల తీరుపై పలువురు నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. మధ్యాహ్నం 2గంటల వరకు ఎదురుచూశాం. ఆ సమయం అయిపోయింది. ఏదైనా అప్‌డేట్ ఉందా? అని ఒకరు పోస్టు పెట్టగా.. మీరు ఇచ్చిన కమిట్‌మెంట్ ప్రకారం ఈ మధ్యాహ్నం 2గంటలకు తుది కీ విడుదల చేయాలి. కానీ, ఇప్పటివరకు వెబ్‌సైట్‌లో ఎలాంటి అప్‌డేట్ లేదు. ఏం జరుగుతుందో దయచేసి నిర్ధారిస్తారా?' అని మరొకరు పోస్టు చేశారు. ఎన్‌టీఏ.. జేఈఈ మెయిన్స్‌ను సరిగ్గా నిర్వహించడం మీకు అసాధ్యమని అంగీకరించాల్సిందే. ఎన్‌టీఏ నుంచి ఆ బాధ్యతను తీసుకొని వేరొకరికి అప్పగించాలని పీఎంవోకి నా విజ్ఞప్తి' అని మరొకరు పోస్టు పెట్టగా.. 'బహుశా ఎన్‌టీఏ అధికారులు వేరే గడియారం వాడుతున్నారేమో' అని మరొకరు 'ఎక్స్'లో అసహనం వ్యక్తపరిచారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో పేపర్ –1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 11న ప్రాథమిక కీ విడుదల చేసిన ఎన్‌టీఏ.. ఈ నెల 13వరకు అభ్యంతరాలను స్వీకరించింది. రెండో విడత పరీక్షలకు దాదాపు 10లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## హూతీల చమురు రేవుపై అమెరికా దాడి

### 74 మంది మృతి.. 171 మందికి గాయాలు

**దుబాయ్ :** యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారుల అధీనంలోని రాస్ ఇసా చమురు రేవు లక్ష్యంగా అమెరికా భారీ వైమానిక దాడి చేసింది. ఈ దాడిలో 74 మంది ప్రాణాలు కోల్పోయారు. 171 మందికి పైగా గాయాల పాలయ్యారు. ఇప్పటివరకు హూతీలపై అమెరికా నిర్వహించిన అతి పెద్ద దాడి ఇదే. గత నెల 15 నుంచి యె–మెన్‌పై అగ్రరాజ్యం భారీస్థాయిలో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. గురువారం రాత్రి నుంచి రాస్ ఇసాపై అమెరికా యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించడం ప్రారంభించాయి. చనిపోయిన వారికి సంబంధించిన వీడియో ఫుటేజీని హూతీలు విడుదల చేశారు. "ఇరాన్ మద్దతున్న హూతీ ఉగ్రవాదులకు ఇంధనం లభించే వనరులపై చర్యలు తీసుకున్నాం. పదేళ్లుగా మొత్తం ప్రాంతాన్ని భయభ్రాంతులకు గురిచేసేందుకు ఈ రేవు నుంచి వచ్చే అక్రమ ఆదాయాన్ని హూతీలు వాడుకుంటున్నారు. దీన్ని వారికి దూరం చేశాం" అని అమెరికా సెంట్రల్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. యెమెన్ పౌరులకు హాని చేయాలన్న లక్ష్యంతో ఈ దాడి చేయలేదని వివరణిచ్చింది. మరోవైపు గాజావ్యాప్తంగా శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 17 మంది పాలస్తీనియులు మృతి చెందారు. ఈ ఆరోపణలపై వాషింగ్టన్‌లోని చైనా దౌత్య కార్యాలయ ప్రతినిధి లియూ పెంగ్యూ మాట్లాడుతూ.. తమకు ఈ విషయంపై తగిన సమాచారం లేకపోవడంతో ఎటువంటి వ్యాఖ్యలు చేయలేమని పేర్కొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి : కెటిఆర్



**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదని కెటిఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ– నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరారు.

## లింగపల్లి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు.ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు– రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ. 6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు. నిన్న (గురువారం) కూడా ఇదే తరహాలో దాధర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న సమయంలో, 12 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పట్టు–కున్నారు. పోలీసుల విచారణలో ఒడిశా రాష్ట్రం భరంపురా నుంచి గంజాయి తరలింపుగా ఈ ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ సమీరా బిసోయ్‌ను కూడా జీఆర్‌పీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు– అధికారులు తెలిపారు. ప్రమాదకర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటు–న్నారు. ప్రతి ప్రయాణికుడు అనుమానాస్పద వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇటు–వంటి అక్రమ కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విమానం ల్యాండ్ కాసేపటికే పైలట్ మృతి

### దర్యాప్తునకు డీజీసీఏ ఆదేశం

**దిల్లీ:** ఇటీవల ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యువ పైలట్ అర్మాన్ మృతి ఘటనపై డీజీసీఏ స్పందించింది. విమానం ల్యాండ్ అయిన కాసేపటికే అతడు మరణించిన ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది. ఇలాంటి ఘటనల్ని ఎదుర్కొనేలా ప్రస్తుత మార్గదర్శకాలు, సర్క్యులర్‌లను పరిశీలించి.. అవసరమైన మార్పులను సైతం సూచించాలని దర్యాప్తు బృందాన్ని కోరింది. ఏప్రిల్ 9న శ్రీనగర్ నుంచి దిల్లీకి విమానం నడిపిన కొద్దిసేపటికే విమానాశ్రయంలో అర్మాన్ (30) వాంతులు చేసుకొని కుప్పకూలినట్లు సమాచారం. దీంతో అతడికి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఇద్దరు సభ్యులతో డీజీసీఏ దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆరు మాసాల్లోగా దర్యాప్తు నివేదిక సమర్పించాలని డీజీసీఏ చీఫ్ ఫయాజ్ అహ్మద్ కిద్వాస్ ఆదేశించారు. "యువ పైలట్ మృతిపై డీజీసీఏ డిప్యూటీ డైరెక్టర్, ఎయిర్ సేఫ్టీ ఇన్వెస్టిగేషన్ ఇన్‌ఛార్జ్ విశాల్ యాదవ్, డీఎంఎస్(సీఏ) సబ్జెక్ట్ నిపుణుడు, గ్రూప్ కెప్టెన్ ముర్తాజా సభ్యుడిగా దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశాం. పైలట్ అర్మాన్ మృతిపై ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. దిల్లీ విమానాశ్రయంలో ఉన్న వసతులపై, ప్రోటోకాల్, ఇతర వివరాలు సేకరించనుంది. పైలట్‌కు అనారోగ్యం, వాతావరణ అనుకూలత, ఇతర అంశాలపైనా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి వివరాలు సేకరించాలని దర్యాప్తు బృందానికి సూచించాం" అని డీజీసీఏ చీఫ్ వివరించారు.

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

- మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా
- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ- చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ- చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్య్ర సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు




ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరుకైన రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు-వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టుబడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

### ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్

**గజ్వేల్, ఆర్గాన్ న్యూస్ :** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు-, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ సర్కార్ ఉంటుందో.. ఊడుతుందో!

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు

**వరంగల్, ఆర్గాన్ న్యూస్ :** అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీ-లంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో... ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారధి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.

## భూభారతితో సమస్యలకు చెక్

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి సామాన్య రైతుకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చిన మేరకు భూ భారతి చట్టం తీసుకువచ్చామని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంచుకున్నట్లు- తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాదా బైనామాద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల 24 వేలు ఆన్‌లైన్ లో ఉన్నాయని, అన్నింటికీ భూ భారతిలో అవకాశం కల్పించి రైతులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా భూ భారతి చట్టం రూపొందించి, చట్టం చేసిన 90 రోజుల్లోనే విధి, విధానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్‌లో రైతు సమస్యలపై దరఖాస్తు చేస్తే ముందుగా తహశీల్దార్ పరిధిలో ఉంటుందని, తహశీల్దార్ చేయకపోతే ఆర్డిఓ, అదనపు కలెక్టర్ సరిచేయాలని, కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నట్లు- అందులో సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్‌లోని రెవెన్యూ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు నిబద్ధతలో పనిచేయాలని, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు- చేసి స్వయంగా కలెక్టర్లు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చెప్పిన మాట వినలేదని విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, 23 వేల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక అధికారి ఉండాలనే ఉద్దేశంతో తిరిగి గ్రామపాలనాధికారుల వ్యవస్థ తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిష్కంచేందుకు కృషి చేస్తారన్నారు. ధరణి చట్టం చేసిన తర్వాత రెవెన్యూ సదస్సులు ఎందుకు పెట్టలేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. సదస్సులు పెడితే ధరణి బాధితులు మీ వీపులు పగలకొట్టేవారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి పొంగులేటి వ్యాఖ్యానించారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సాగు చేసుకుంటున్న రైతుల పేర్లకు బదులు, పింక్ షర్ట్ వేసుకున్న వాళ్లకు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చింది గత కేసీఆర్ సర్కార్ అని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు అక్కడున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ధరణి పార్ట్ బీలో 18 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, పేదల ఆరున్నర లక్షల ఎకరాల భూమి అందులోనే ఉందని చెప్పారు. ఆ పేదల భూ సమస్యకు భూభారతి పరిష్కారం చూపుతుందని ఆయన హామీ ఇచ్చారు. భూముల మ్యాప్‌లు ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని, భూముల కొలతలకు, 6 వేల మంది సర్వేయర్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భూభారతి చట్టానికి విధివిధానాలు ఖరారు చేశామని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్చలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు.

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం



**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దీన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీయాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రానికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్నబియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రేప్-1 తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### - భారాస నేత రాకేశ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్:** గ్రూప్-1 పరీక్షల విషయంలో హైకోర్టు తీర్పు టీజీపీఎస్సీకి చెంపపెట్టు అని భారాస నేత రాకేశ్‌రెడ్డి అన్నారు. అవతకవలపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో ధర్మానిదే అంతిమ విజయమని స్పష్టమైందన్నారు. పోరాడిన అభ్యర్థులది విజయం, అండగా నిలిచిన భారాసది నైతిక విజయం. పరీక్షల్లో 10 మంది అభ్యర్థులు ఎలా పెరిగారు. ఇది కూడా సైబర్ నేరమా? పక్కాగా ఒక ప్యాటర్న్ ప్రకారం మార్కులు వేసినట్లు కనిపి స్తోంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో 21 ఉల్లంఘనలు జరిగాయి. దీనిపై న్యాయవిచారణ లేదా సీబీఐ విచారణ జరపాలని ఏనుగుల రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

### సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీం కోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు నడిపిస్తున్నట్టు- ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలని అన్నారు.



## వారిద్దరే చరిత్ర సృష్టించిన నాయకులు

### మహారాణాప్రతాప్ సింహ్ విగ్రహావిష్కరణలో రాజ్‌నాథ్

**ఛత్రపతి శంభాజీనగర్, ఏప్రిల్ 18 :** మేవాడ్‌ని పాలించిన మహారాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ మహారాజ్.. ఇద్దరూ నిజమైన జాతీయ హీరోలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. అంతేగానీ, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాదన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో ఏర్పాటు-చేసిన మహా రాణాప్రతాప్ విగ్రహాన్ని సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ధైర్యం, దేశభక్తికి మహారాణా ప్రతాప్ ప్రతిరూపమన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలకు మహారాణా ప్రతాప్ నుంచే ప్రేరణ పొందారని తెలిపారు. భారత స్వాతంత్య్రానంతరం కొందరు వామపక్ష చరిత్రకారులు రాణా ప్రతాప్, శివాజీ మహారాజ్‌కు తగినంత గుర్తింపు ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ఔరంగజేబును మాత్రం ప్రశంసించారని పేర్కొన్నారు. ఔరంగజేబును హీరోగా భావించేవారు అతడి క్రూరత్వం, ఛాందసవాదంపై పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాసిన పుస్తకం చదివాలని ఈ సందర్భంగా సూచించారు. మహారాణా ప్రతాప్ తన ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. అక్బర్ ఆధిపత్యాన్ని సవాల్ చేశారని.. అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి తన ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆదివాసీలు, ముస్లింలు ఆయన సైన్యంలో భాగంగా ఉండేవారని.. హకీం ఖాన్ సూరి మొఘలులతో జరిగిన హల్దిఘాటీ-యుద్ధంలో తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. ముస్లిం యువకులు శివాజీ మహారాజ్‌కు బాడీగార్డుగా ఉండేవారన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు.. ట్రాఫిక్‌కు అంతరాయం

**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్



ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్, కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఏరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.


**డాక్యుమెంట్స్ పోయినవి**

**నేను అనగా ఇండ్ల మణికంఠ తండ్రి వెంకన్న,వయసు 31, సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రానికి చెందిన వ్యక్తిని ఈనెల 16-04-2025న సూర్యాపేట నుండి మా గ్రామం అయిన మోతెకు వెళుతుండగా నా యొక్క బైక్ పై ఉన్న డాక్యుమెంట్స్ జారిపోయినవి అవి అత్యంత విలువైనవి కావున, దొరికిన వారు దయచేసి ఈ నెంబర్ 84639 34228 ను సంప్రదించగలరు.**

# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు?



దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక,ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్దికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి.

కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతక్యతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా..వారిలో నిజాయితీ కానరావడం లేదు.

మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

19-04-2025
ఎడిటర్

# బిజెపిలో మారుతున్న సమీకరణాలు

- సమర్థ అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు
- పార్టీ,ప్రభుత్వంలో మార్పులు అంటూ ప్రచారం

**న్యూఢిల్లీ, ఆర్గాన్ న్యూస్ :** బిజెపి తదుపరి అధ్యక్షుడి ఎంపికపై బిజెపి ఇంకా స్పష్టత ఇవ్వకున్నా.. సమర్థ నేత అన్వేషణలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణ్యాదికి చెందిన, బలహీనవర్గాలకు చెందిన నాయకుడిని ఎంపికచేసే పనిలో ఉన్నట్లు దేశ రాజధానిలో వార్తలు ప్రచారం అవుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడితో పాటు, పలు రాష్ట్రాల అధ్యక్షులను నియమించాల్సి ఉంది. సామాజికి సమీకరణాలు కూడా ముఖ్యమే. అన్నింటికీ మించి ఆర్ఎస్ఎస్ భావజాలానికి దగ్గరగా ఉన్న సమర్థ నేత కూడా అవసరమే. ఈ క్రమంలో గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు బలంగా వినిపించింది. మధ్యప్రదేశ్ సిఎంగా బలమైన ముద్ర వేసారు. ఇప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఆయనపట్ల ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకత ఉండకపోవచ్చు. ఇదంతా ఒక ఎత్తయితే దక్షిణాదిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని మోడీ సందర్శించడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో త్వరలో భారతీయ జనతా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక




మార్పులు జరగనున్నట్లు రాజకీయ ప్రచారం సాగుతోంది. మరో వారం పది రోజుల్లో బీజేపీకి జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీపై పూర్తిగా పట్టుబిగించి ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయనున్న బలమైన నేతనే పార్టీ అధ్యక్షుడుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేతలకు, బీజేపీ అగ్రనేతలకు మధ్య చర్చ సాగిందన్న ప్రచారం కూడా ఉంది. ఈ క్రమంలోనే బలమైన నేత అన్వేషణలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, హరియాణా సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను కూడా నియమించాల్సి ఉంది. పార్టీలో సిద్దాంతానికి కట్టుబడి ఉండే నేతలను ప్రధాన కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ప్రధాని మోదీ పూర్తిస్థాయి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరపనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్నవారికి అవకాశం కల్పించనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పార్టీలోనూ, మంత్రివర్గంలోనూ యువనేతలకు కూడా కీలక ప్రాధాన్యం కల్పించనున్నట్లు- తెలిసింది. నాలుగైదు రాష్ట్రాల్లో గవర్నర్లను కూడా మార్చే అవకాశాలు లేకపోలేదు. మరోవైపు హోంమంత్రి అమిత్ షా కూడా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ తో చర్చలు జరిపారు. మోదీ కూడా వీరితో మంతనాలు జరిపినట్లు సమాచారం. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను కేంద్రంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆయన దక్షిణాదిలో,ముఖ్యంగా తమిళనాడులో ప్రభావం చూపే నేతగా ఎదిగారు.అన్నాడిఎంకేతో బీజేపీ జతకట్టడంతో ఆయన తమిళనాడు అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అన్నామలైను కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశం కూడా లేకపోలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి.

# ట్రైన్‌లో అత్యాచారం ఘటన.. ఉత్తిదే

## యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్, ఆర్గాన్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో అత్యాచారయత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లో నుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి. ఎటు-వంటి ఆధారాలు ఆమె




చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు- ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటువంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు.



# అమరావతిలో 2న ప్రధాని మోడీ పర్యటన


## మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పటు

**అమరావతి, ఆర్గాన్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్న వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంత్రులతో కమిటీలను ఏర్పాటుచేసిది. రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రధాని పర్యటన కొనసాగనుంది.. భారత ప్రధాన మంత్రి రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు .. ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం.. అందులో భాగంగా.. ప్రధాని మోడీ ఏపీ పర్యటన ఏర్పాట్లకు సంబంధించి ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు దారీ చేసింది.. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమర్ యాదవ్, నాదెండ్ల మనోహర్.. కొల్లు రవీంద్ర సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన.. సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు... ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని కమిటీ నిర్ణయాలు తీసుకోనుంది. ఇప్పటికే ప్రధాని మోడీ పర్యటన కోసం నోడల్ ఆఫీసర్‌గా వీర పాండ్యన్‌ను నియమించింది. రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఇప్పటికే ఖరారైంది. మే 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు ప్రధాని.. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ క్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

- రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి
- కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న



దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేడ్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# పంజాబ్ ఉగ్రవాది హర్‌ప్రీత్ సింగ్ అరెస్ట్

**చండీఘడ్, ఏప్రిల్ 18 :** పంజాబ్ పోలీసుల్ని వణికించిన ఉగ్రవాది హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ హ్యాపి పాసియాను అమెరికాలో అరెస్టు చేశారు. హర్‌ప్రీత్ అరెస్టుకు చెందిన ఫోటోలను విడుదల చేశారు. అతన్ని ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కస్టడీకి తీసుకెళ్లారు. అక్రమ రీతిలో అమెరికాలో ప్రవేశించిన హరిప్రీత్ .. బర్నర్ ఫోన్ల ద్వారా అరెస్టు నుంచి ఇన్నాళ్లూ తప్పించుకున్నాడు. ఇండియాలో అతను మోస్ట్ వాంటెడ్ క్రిమనల్. అతని తలపై 5 లక్షల నజరానా కూడా ఉన్నది. పంజాబ్‌లో ఇటీవల జరిగిన హింసకు ఇతనే ప్రధాన కారకుడు. గడిచిన ఆరు నెలల్లో 14 ఉగ్రదాడులు జరడానికి కారణంగా హరిప్రీత్ అని పోలీసులు పేర్కొన్నారు. 2024 నవంబర్ నుంచి అమృత్‌సర్‌లో వరుసగా పేలుళ్లు జరిగాయి. ఆ పేలుళ్ల వెనుక ఇతన హస్తం ఉన్నట్లు- తేలింది. పేలుళ్లకు తానే కారణమని అతను సోషల్ మీడియాలో ప్రచాచం చేశాడు. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ, బబ్బార్ కల్సా ఇంటర్నేషనల్‌తో జత కలిసి హరిప్రీత్ సింగ్ పంజాబ్‌లో ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడినట్లు- భద్రతా దళాలు ఆరోపించాయి. తాజాగా ఓ యూట్యూబర్ ఇంటితో పాటు- బీజేపీ నేత మనోరంజన్ కాలియా ఇంటిపై కూడా అతను దాడి చేయించాడు. ఈ రెండు ఘటనలు జలంధర్‌లోనే జరిగాయి.

# ఎస్సీ రిజర్వేషన్లపై నోటిఫికేషన్ జారీ

## ఆయా వర్గాలకు రిజర్వేషన్ల వర్తింపు

**అమరావతి, ఆర్గాన్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై ఉపకులాలకు వర్తించే రిజర్వేషన్లను నిర్వచిస్తూ ప్రభుత్వం నోటిఫికే షన్ జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి గురువారం ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తాజాగా రిజర్వేషన్ నిబంధనలు, మార్గదర్శకాలు విడుదల చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొంది. దీని ప్రకా రం.. మొదటి గ్రూప్‌లో ఉన్న రెల్లి సహా 12 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. రెం డో గ్రూప్‌లో మాదిగ సహా 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్, మూడో గ్రూప్‌లో మాల సహా 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించనున్నా రు. ఎస్సీ వర్గీకరణ కింద మొత్తం 15 శాతం రిజర్వే షన్ కల్పించేలా ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. మొత్తం 200 రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మూడు కేటగిరిల్లోనూ మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.



# ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో శుక్రవారం 22 మంది మావోయిస్టులు భద్రతా దళాల ముందు లొంగిపోయారు. వారిలో 12 మందిపై రూ.40 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. అమానవీయ మావోయిస్టు భావజాలం, స్థానిక గిరిజనులపై జరిగిన దురాగతాలతో నిరాశ చెందామని పేర్కొంటూ తొమ్మిది మంది మహిళలు సహా 13 మంది మావోయిస్టులు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సెస్ (సీఆర్‌పీఎఫ్) సీనియర్ అధికారుల ముందు లొంగిపోయారని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. వీరంతా పలు హింసాత్మక, విధ్వంసకర సంఘటనల్లో పాల్గొన్నారని పోలీసులు చెప్పారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలిటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, స్క్వాడ్ సభ్యురాలు.. అతని భార్య ముచాకి జోగి ఉన్నారని, వీరిపై రూ.8 లక్షల రివార్డు ఉండగా.. మావోయిస్టుల ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి బుధ్రాలపై ఒక్కొక్కరిపై రూ.5 లక్షల రివార్డు ఉందన్నారు. మరో ఏడుగురు కార్యకర్తలపై రూ.2 లక్షల రివార్డు, ఒకరిపై రూ.50వేలు రివార్డు ఉన్నట్లు తెలిపారు. వీరందరికీ ఒక్కొక్కరికి రూ.50,000 సాయం అందించామని.. ప్రభుత్వ పునరావాస పథకాన్ని వర్తింపజేస్తామని చెప్పారు. గతేడాది సుక్మాతో సహా బస్తర్ ప్రాంతంలో దాదాపు 792 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా తుడిచిపెడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం పునరుద్ఘాటించిన నేపథ్యంలో మావోయిస్టుల లొంగుబాటు ప్రాధాన్యం సంతరించుకుంది. మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవాల పరేడ్‌లో షా మాట్లాడుతూ.. మావోయిస్టులు లేని భారత్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మావోయిస్టుల ఏరివేత మిషన్‌కు సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) వెన్నెముకగా నిలిచిందని ప్రశంసించారు. ఫలితంగా ఆ ప్రాంతాల్లో మావోయిస్టుల హింసాత్మక ఘటనలు 70శాతానికి పైగా తగ్గి ఇప్పుడు ముగింపు దశకు చేరాయన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడం కోసం ప్రత్యేక కోబ్రా దళాన్ని ఏర్పాటుచేశామన్నారు.

# ప్రాంతీయం



## ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు
# పారదర్శకంగా జరగాలి

- అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత
- చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి
- అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం

**మధిర ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డిర్డిఏ, పిడి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

### చెరువులు - పర్యాటక అభివృద్ధికి టెండర్లు

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు సిఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వెధర్ యాప్‌తో రైతుకు మేలు

- పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో వెధర్ యాప్
- జిల్లా పౌర సరఫరాల అధికారి

**కూసుమంచి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** సివిల్ సప్లై కమిషనర్ పంట నష్టం మరియు మానవ నష్టం జరగకుండా నూతన వెదర్ యాప్ ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ జిల్లాలలోని పీపీసీ సెంటర్ల వద్ద ఎప్పుడు వర్షం పడుతుంది ఎన్ని గంటలకు వర్షం పడుతుంది అన్నది సమాచారం కరెక్ట్ గా ఇస్తుందని అందువల్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంట నష్టం జరగకుండా కాపాడుకోవచ్చునని ఖమ్మం జిల్లా పౌర సరఫరాల అధికారి ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శుక్రవారం పాలేరు మరియు తిరుమలాయపాలెం మండలాలలోని పిపిసి సెంటర్లను సందర్శించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఫైన్ రకం 8646.520 మరియు కామన్ రకం 1982.240 మొత్తం 10628.760 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం సన్నరకం దాన్యమునకు ప్రోత్సాహంగా అందించే బోనస్ జిల్లాలో ఇప్పటి వరకు రబీ సీజన్లో 115 రైతులకు 10864.8 క్వింటాల పంటకు గాను 54,32,400.00 రైతుల ఖాతాలో నగదు పడిందని తెలిపారు.




# వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లింల ర్యాలీ

- ముఖ్య అతిథిగా ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మొహమ్మద్ అసద్

**నేలకొండపల్లి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ చట్టాల సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నేలకొండపల్లి మండలంలోని ముస్లింల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక మజీద్ నుంచి ప్రారంభమై, పొట్టి శ్రీరాములు సెంట ఓర్ గుండా ఎంఆర్ఓ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సమాజానికి చెందిన అధిక సంఖ్యలో పురుషులు, మహిళలు మండల అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది. తమ హక్కుల పరిరక్షణకు మద్దతుగా ఏకతాటిపై నడుస్తూ సమైక్యంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి ర్యాలీలో ముఖ్యఅతిథిగా హాజరైన ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అసద్, పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలు ముస్లింల హక్కులను హరించే విధంగా ఉన్నాయని తెలిపారు. ముస్లింల ఆస్తులు, హక్కులు పరిరక్షించాల్సిన అవసరం ఎంతగానో ఉందని స్పష్టంచేశారు. ఇలాంటి సమిష్టి చర్యలు ముస్లింల ఐక్యతను చాటుతున్నాయని, కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి నేలకొండపల్లి మండల ముస్లింల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికే
# రెవెన్యూ సదస్సులు

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్



**ఖమ్మం/నేలకొండపల్లి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇంచార్జ్ కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. చెరువు మాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 160, కొత్త కొత్తూరు గ్రామానికి సంబంధించి 28 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మండలంలోని సదాశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46 కు పైగా దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటు హర్షణీయం

- సిఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునః సమీక్షించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 256 మంది లబ్ధిదారులకు రూ.1.56కోట్ల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని170 మంది లబ్ధిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తు దారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించండి దేశాన్ని పరిరక్షించండి

- వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయండి
- ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా ముస్లింల మానవహారం



**ఖమ్మం వన్ టౌన్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** రాజ్యాంగాన్ని రక్షించండి దేశాన్ని పరిరక్షించండి వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయండి అంటూ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ముస్లింలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు ఇస్తూ ట్రాఫిక్ కు ఎటువంటి అవాంతరం కలగకుండా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా పిలుపు మేరకు మానవహారలు నిర్మించి తమ నిరసన ప్రకటించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మధ్యాహ్నం నమాజు అనంతరం ముస్లిమ్స్ మానవహారాన్ని ఏర్పాటుచేసి , కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ 2025 చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజ్యాంగాన్ని రక్షించాలని దేశాన్ని పరిరక్షించాలని ప్ల కార్డులు చేతబూని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం శాఖాబాధ్యులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ ముఫ్తీ జలాలుద్దీన్ మహమ్మద్ ఇలియాస్ మహమ్మద్ అసద్ మహమ్మద్ సాదిక్ ముఫ్తీ రవూఫ్ లు ప్రసంగించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీసుకొని వచ్చిన వక్ఫ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ పై సుప్రీంకోర్టులో రెండు రోజుల పాటు జరిగిన వాదనలో రెండు అంశాలకు సంబంధించి సుప్రీం కోర్టు యధాతధ స్థితిని ముస్లిమేతరలకు స్థానం కల్పించడంపై నిలువుదల చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని రాజ్యాంగ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని కోరారు.

### చట్టం రద్దయ్యేవరకు పోరాటం

ఈ వక్ఫ్ చట్టం రద్దు అయ్యేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా పిలుపు మేరకు వివిధ మసీదులకు చెందిన ఇమాములు ఆయా మసీదు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా సాగేలా చేసిన కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నిబద్ధతతో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.


### పలు పార్టీలు , వివిధ సంఘాల సంఘీభావం

ముస్లిం సోదరుల మానవహర నిరసన కార్యక్రమానికి అధికార కాంగ్రెస్ పార్టీ తోపాటు ప్రతిపక్షం టిఆర్ఎస్ సిపిఎం సిపిఐ ఎమ్మార్పీఎస్ మాల మహానాడు లంబాడి హక్కుల పోరాట సమితి వంటి సంఘాలు ప్రజాస్వామ్యకవాదులు లౌకిక వాదులు మేధావులు మద్దతు ప్రకటించడమే కాకుండా సంఘీభావం ప్రదర్శించారు. నెలకొండపల్లి కూసుమంచి మధిర వైరా ఎల్లందు తదితర మండల ప్రధాన రహదారులలో ముస్లింలు మానవహారాన్ని ఏర్పాటు చేసి నిరసన ప్రకటించారు. ఆయా మండలాలో ఇమాములు మసీదు కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**ముదిగొండ,ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18:** ముదిగొండ మండల పరిధిలోని ముదిగొండ వనంవారి కిస్టాపురం గ్రామాలలో పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణి కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ గ్రామాల వారీగా మే నెల 16 వరకు అన్ని గ్రామాలలో టీకాల కార్యక్రమమును పూర్తి చేయడం జరుగుతుందని మండల పశు వైద్యాధికారి డా పి.అశోక్ తెలియజేయడం జరిగింది. కావున రైతులందరు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించా రు ఈ కార్యక్రమములోపశు వైద్య సిబ్బంది గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.





# రైతు పంటకు జవాన్ల రక్ష

- రోడ్డుపై తడుస్తున్న ధాన్యంపై తార్పాళ్ళు కప్పి రైతుకు చేయందించిన సైనికులు

**నాగార్జున సాగర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం కేంద్రంలో చెక్ పోస్ట్ సమీపంలో వర్షానికి అక్కడ రైతు పోసిన ధాన్యం తడుస్తుండగా అటుగా వెళుతున్న జవాన్ సైనికులు అక్కడ ఆగి రైతుకి సహాయం చేయడం జరిగింది. వాహనంలో వెళుతూ రోడ్డు పై పోసిన ధాన్యం తడుస్తుంటే రైతు ఒక్కడే తార్పాళ్లు కప్పడం చూసి వాహనం ఆపి పదిమంది జవాన్లు శరవేగంగా ఉన్న తార్పాళ్లు అన్నీ కప్పి వర్షం నుండి దాన్యం తడవకుండా రక్షణ కల్పించారు. ఈ విషయం వీడియో తీసి సోషల్ గ్రూపులో పెట్టగా రైతు సైనికుడు వారిద్దరి వల్లనే మనం ఇలా సురక్షితంగా జీవించగలుగుతున్నామని నేటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.



# క్రీస్తు చేసిన ప్రాణ త్యాగం మానవాళికి రక్షణ భాగ్యం

- శాంతి సందేశం అందించిన ఫాదర్ సెభాస్టియన్

**నేలకొండపల్లి, ఆర్గాన్ న్యూస్,ఏప్రిల్ 18:** నేలకొండపల్లి విచారణ గురువులు ఫాదర్ పాలెపు సెభాస్టియన్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో పరిశుద్ధ సిలువ మార్గాన్ని క్రైస్తవ విశ్వాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్రీస్తు భగవానుడు శరీర దారియై పరలోకం నుండి భువికి దిగివచ్చి సర్వ మానవాళి చేసిన పాపముల నిమిత్తమై సిలువలో తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన ఈ పవిత్ర రోజును ప్రపంచవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే గా క్రైస్తవులు జరుపుకుంటారు. ఉదయం 9 గంటలకు ప్రారంభించిన సిలువ మార్గం మూడు గంటలు నిరంతరంగా కొనసాగింది సిలువ యాత్రను పూర్తిచేసుకొని దేవాలయంలోనికి వొచ్చిన భక్తులకు ఫాదర్ సెభాస్టియన్ శాంతి సందేశాన్ని అందించారు. యేసు క్రీస్తు చేసిన ప్రాణ త్యాగం సమస్త మానవాళికి రక్షణ భాగ్యం అని ప్రతీ ఒక్కరు క్రీస్తును పోలి నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ మిక్కిలి జోషేప్,ప్రసాద్ లతో పాటు పెద్దలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

- మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం
- నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్వావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక దృష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్ తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్ కృష్ణ ఎంపిడివోలు హేంకుబాబు శుభాషిణి ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్ మధుకర్ శాఖల అధికారులు శివాలాల్ శివకృష్ణ వెంకటస్వామి నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి లగడపాటి రమేష్ పొలమూరి శ్రీనివాస్ నూనావత్ గోవిందు లింగయ్య అజయ్ యాంద్ర మహేష్ నగేష్ పూనెం శ్రీను గౌస్ నాని వెంకటేష్ హరీష్ రమణ జక్రయ్య వీరయ్య చంద్రయ్య శ్రీనివాసరెడ్డి కొల్లి నాగేశ్వరరావు ఆకుల వెంకటేశ్వర్లు పూర్ణ పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్గాన్ న్యూస్
6
తెలంగాణ
శనివారం
19 ఏప్రిల్ 2025
www.organnews.in
organ.today@gmail.com
@organnews

# ప్రాంతీయం



## నాటు కోళ్ల ఫామ్ ప్రారంభించిన దయాకర్

### - మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి

**నేలకొండపల్లి ఆర్గాన్ న్యూస్ ఏప్రిల్ 18 :** నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామంలో మహబూబ్ జాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటు కోళ్ల ఫామ్ షెడ్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాదర్, ఇమామ్, మేళ్లచెరువు నాగేశ్వరరావు, విరబాబు, రహీంతుల్లా, బోడ్డు బోందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, కట్టేకోల నాగార్జున, కొమ్మూరి నరేష్, గుండా బ్రహ్మం, చిట్టెం సెట్టి వెంకటేష్, కైలాసపు వెంకటేష్, కుక్కల హనుమంతరావు లక్ష్మయ్య రవి శ్రీనివాస్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మోసిన భక్తులు

**చింతకాని ఆర్గాన్ న్యూస్ ఎప్రిల్ 18 :** చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం, గాంధీ నగర్, చింతకాని తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు శిలువ మోసిన భక్తులు శిలువ ఎత్తుకుని చింతకాని గ్రామం లో ఊరేగింపు గా ఆనందోత్సాహాలతో గుడ్ ఫ్రైడే నిర్వహించారు.

## మానకొండూర్ సిఐ కె.లక్ష్మీనారాయణ బదిలీ..!

**మానకొండూర్ ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** మానకొండూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సిఐగా విధులు నిర్వహిస్తున్న కే లక్ష్మీనారాయణను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ ఎస్ చంద్ర శేఖర్ రెడ్డి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు మల్టీ జోన్ పరిదిలోని 5గురు సిఐలను బదిలీలు చేయగా సిఐ లక్ష్మీనారాయణను ఐజీ కార్యాలయానికి అటాచ్ చేసి వరంగల్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐగా విదులు నిర్వహిస్తున్న బి సంజీవ్ ను మానకొండూర్ సిఐగా నియమించినట్లు మల్టీ జోన్-1 ఐజి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రకటన వెలువడింది.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### రైతులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు శుక్రవారం శంకరపట్నం మండలంలోని తాడికల్ కరీంపేట్ కొత్తగట్టు లింగాపూర్ మెట్పల్లి ఆముదాలపల్లి మొలంగూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి అమ్మి మోసపోవద్దని కోరారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచుల కొరత సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు ఈ కార్యక్రమాల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి పార్టీ నాయకులు బండారు తిరుపతి ఉప్పుగళ్ల మల్లారెడ్డి జనగామ అనిల్ కుమార్ ఎగ్గని రమేశ్ తాడిచర్ల తిరుపతి తడిసిన నారాయణ రెడ్డి గొట్టె మధు అమ్ముల ఓదెలు నేరెళ్ల సంతోష్ ఇషాముద్దీన్ షారుఖ్ బొంగోని శ్రావణ్ జి ప్రవీణ్ రాజ్ కుమార్ గుర్రం వీరయ్య గడ్డి తిరుపతి టి సత్యనారాయణ తణుకు ప్రభాకర్ కె మధుకర్ రెడ్డి కల్వకుంట్ల తిరుపతి చింతకుంట తిరుపతి రమేశ్ టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండగా రేవంత్ ప్రభుత్వం

- రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్, ఏప్రిల్ 18, ఆర్గాన్ న్యూస్ :** మహబూబాబాద్ మండలం, పర్వతగిరి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గౌరవ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. అనంతరం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శనిగాపురంలో భువనేశ్వరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. 'రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్కు రూ.2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన



ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీ గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, డైరెక్టర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదిపరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొడూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట కొత్తపల్లి నుస్తులాపూర్ నల్లగొండ మక్తపల్లి బాలయ్యపల్లి పర్లపల్లి మొగిలిపాలెం నర్సింగాపూర్ పోలంపల్లి మల్లాపూర్ మన్నెంపల్లి పోరండ్ల గ్రామాల్లో ఐకేపీ సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగానే రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో



మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు కుంట రాజేందర్ రెడ్డి శ్రీగిరి రంగారావు బుధారపు శ్రీనివాస్ ఎస్ కొండల్ రావు గోగూరి నర్సింహారెడ్డి చింతల లక్ష్మారెడ్డి రెడ్డిగాని రాజు నోముల అనిల్ ఎలుక రాజు గోదారి తిరుపతి పొన్నాల చిరంజీవి మార్క నర్సయ్య పెంట వినోద్ కుమార్ చిట్టి బాబు కె సంపత్ జొన్నవగడ్డ లింగయ్య చిరుతల శ్రీధర్ గట్టు మల్లేశం దుబ్బాల నర్సయ్య తూముల శ్రీనివాస్ ఎస్ తిరుపతిరెడ్డి రాములు యాదవ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

### ఎమ్మెల్యే డా కవ్వంపల్లి

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు శుక్రవారం మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి మానకొండూర్ రంగపేట పచ్చునూరు వెల్ది వేగురుపెల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇక నుంచి తాలు తేమ తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు గతంలో పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని ఆయన ఆరోపించారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు



బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని ఆయన చెప్పారు ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల తహశీల్దార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్ వైస్ చైర్మన్ ఆర్ తిరుమల్ రెడ్డి పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్ పి కనుకయ్య శ్రీనివాస్ రావు ఎం నాగిరెడ్డి బి మల్లయ్య గౌడ్ ఎన్ బాబురావు దాసరి శంకర్ వాల అంజుత్ రావు బోళ్ల మురళీధర్ సాయిరి దేవయ్య మాడ తిరుపతి రెడ్డి కనుకం అశోక్ కోండ్ర సురేష్ రొంటాల లక్ష్మారెడ్డి శ్రీధర్ సుధగోని తిరుపతి గౌడ్ ఇర్ఫాన్ మడవు ప్రేమ్ కుమార్ కనుకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో పల్లెలు

- పారిశుధ్యం కానరాదు పక్కా ఇళ్లు లేవు
- నిధులు విడుదల చేయకపోవడంతో కానరాని అభివృద్ధి

**కారేపల్లి,ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18:** పాలక ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకపోవడంతో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని వెంటనే పల్లెల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని సిపిఎం పార్టీ నేతలు కోరారు శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని విశ్వనాధపల్లి ఎర్రబోడు మాధారం గ్రామాల్లో ప్రభుత్వం పక్కా ఇండ్లు లేవని పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్యం అధ్వానంగా ఉందని అయా గ్రామాల ప్రజలు వాపోయారు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమస్యల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వనాధపల్లిలో డబల్ ఇండ్ల కాలనీ రహదారి అధ్వనంగా ఉందని వర్షం వస్తే దారిపై నడవ లేక జారీ పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు కారేపల్లి క్రాస్ రోడ్ నుండి విశ్వనాధపల్లి ప్రధాన రహదారిపై నిత్యం ప్రయాణిస్తుంటారని ఆ దారి వెంట వీధి లైట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వ పధకాలు రైతులకు రుణమాఫీ రైతు భరోసా చాలా మందికి అమలు కాలేదని కూలీలకు ఇందిరమ్మ భరోసా ఇవ్వలేదని తెలిపారు ఎర్రబోడులో గత 12 ఏండ్లుగా ఒక్క పక్కా ఇళ్లు మంజూరు కాలేదని



గ్రామస్తులు తెలిపారు పూరి గుడెసెలు రేకుల షెడ్డుల్లో బిక్కుబిక్కు మంటూ జీవన సాగిస్తున్నామని సర్వే బృందానికి తెలిపారు గ్రామపంచాయతీ భవనం మధ్యలోనే ఆగిపోయింది, అంతర్గత రోడ్లు సైడు కాలువ సమస్యలపై సర్వే బృందానికి వివరించారు సమస్యల పరిష్కారానికి ఈనెల 22 మండలకార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు రేగళ్ల మంగయ్య పండగ కొండయ్య లు తెలిపారు ఈ సర్వేలో వల్లభినేని మురళి గుర్రం వెంకటేశ్వర్లు తుమ్మోజు రామ్మూర్తి కాటేపల్లి నవీన్, షేక్ సైదులు సురబి కొండలు మేస్త్రీ సైదులు ఇమ్మడి నర్సయ్య గుగ్గిళ్ల వెంకన్న వడ్డే రవికుమార్ పూనెం బాబు కాటేపల్లి సామ్రాట్ పొట్లకాయల రమేష్ భూతం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభకు గులాబీ దండు కదలాలి

- పాతికేళ్ల పండుగను జయప్రదం చేయాలి
- కొత్తగూడెం కదం తొక్కాలే వరంగల్ దద్దరిల్లాలె
- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ

**కొత్తగూడెం ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గులాబీ దండు కదలాలని, పాతికేళ్ల పండుగకు కదం తొక్కాలని, గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ అన్నారు. వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు సన్నాహకంగా శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం పట్టణం రామవరంలోని ప్రధాన రహదారి ప్రక్కన కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ సభను విజయవంతం చేయాలని స్వయంగా వాల్ రైటింగ్ రాశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ బండెన బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండిలో వస్తావో కొడకో నైజ సర్కరోడా అంటూ పాడుకున్న తెలంగాణ పల్లెలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం స్వేచ్ఛా వాయువులు పీల్చారని, నేడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నిజాం కాలం నాటి రాచరికపు పాలన సాగిస్తోందని, ప్రశ్నిస్తే కేసులు ఇదేంటని అడిగితే దాడులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో కాజా బాక్ష, మజీద్, పూర్ణ, పెంట్రాజ్, జనిత్,తిరుపతి తదితరులు ఉన్నారు.



## చెరువులో నీరు వృధా రైతుల్లో ఆగ్రహం

**మానకొండూర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18:** నీటి కొరతతో చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కాలంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని ముత్తారం గ్రామంలో చెరువు నీటిని నిర్లక్ష్యంగా వృధా చేస్తున్న ఘటన తీవ్ర విమర్శలకు గురవుతోంది గ్రామానికి చెందిన చెరువులో పుష్కలంగా నీరు ఉన్నదని తెలిసిన కొందరు మత్స్యకారులు చేపల వేట నిమిత్తం చెరువును ఖాళీ చేసేందుకు పెద్ద పైపుల ద్వారా మత్తడి పైనుంచి నీటిని భారీగా బయటకు పంపిస్తున్నారు దీంతో విరివిగా నీరు వృధా అవుతోంది ఇది చూసిన గ్రామ రైతులు స్థానికులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు ఇటీవలి కాలంలోనే పంటలు ఎండిపోతున్నాయని రైతులు రాస్తారోకో చేశారు అలాంటి పరిస్థితుల్లో ఈ విధంగా నీటిని వృధా చేయడం సరికాదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### ముత్తారం చెరువు గ్రామాల జీవనాధారం

కలువల ప్రాజెక్టు చెరువును తుదిగా ముత్తారం చెరువు అనేక గ్రామాలకు సాగునీటిగా భూగర్భజలాల పరిరక్షణకు ప్రధాన ఆధారంగా నిలుస్తోంది ఈ చెరువు ఆధారంగా దాదాపు 10 గ్రామాల రైతులకు వ్యవసాయం సాగుతుంది చెరువులోని నీటిని ఇలాగే వృధా చేస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటిపోవడమే కాకుండా వరి నార్లకు నీరు లభించకపోవచ్చు పశువులకు తాగునీరు ప్రజలకు తాగునీటిపై ప్రభావం పడే ప్రమాదం ఉంది.

### అధికారుల నిర్లక్ష్యం అయితే ఉద్యమమే మార్గం!

ఈ పరిస్థితిని తక్షణమే అరికట్టాలని గ్రామస్తులు అధికారులు సంబంధిత విభాగాలను కోరుతున్నారు దీనిపై చర్యలు తీసుకోకపోతే ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



## రామగుండం కార్పోరేషన్ రిక్షా కార్మికులకు జీతాలు చెల్లించాలి

- సీనియార్టీ ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కార్మికులుగా నియమించాలి
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మద్దెల దినేష్

**గోదావరిఖని,ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్లో ర్యాగ్ పిక్కర్స్ కార్మికులుగా 101 రిక్షాలకు కు చెందిన 202 మంది కార్మికులు ర్యాగ్ పిక్కర్స్ గా 2002 సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తున్నారని వారికి మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. రాహిత్య మున్సిపాలిటిగా తీర్చిదిద్దే వీరు ఇంటింటి ఆతిథ్యాన్ని తీసుకుంటూ మున్సిపల్ వారు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ పైన అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన రిక్షా, ట్రాలీ, ర్యాగ్ పిక్కర్స్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన అన్నారు. ర్యాగ్ పిక్కర్స్ కార్మికుల నుండి 70 మంది కార్మికులను సీనియార్టి ప్రకారముగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా తీసుకున్నారు. మిగతా 130 మందిని కూడా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా నియమించి వారికి ఉద్యోగ భద్రత కల్పించగలరని, అదే విధంగా వారికి రావలసిన సంక్షేమ పథకాలను ఇప్పించగలరని ఆయన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఏఐటియుసి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఎం.ఏ గౌస్ గారు వారికి మద్దతు తెలిపారు.

ప్రాంతీయం

# నగరంలో తిరుగులేని శక్తిగా సీపీఐ ఎదగాలి

- మున్సిపల్ లో ఎర్రజెండా ఎగరడం కోసం కృషి చేయాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి

**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** నగరంలో సీపీఐ పార్టీ ఎదుగుదల కోసం ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు సీపీఐ కరీంనగర్ నగర 11వ మహాసభ సందర్భంగా సీపీఐ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు నగర కార్యదర్శి రిపోర్ట్ ను నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ప్రవేశపెట్టారు అనంతరం ఏర్పాటు చేసిన మహా సభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎర్రజెండా అంటే దోపిడీదారులకు పేదలను అణిచివేసేవారికి గుండెల్లో రైళ్లు పరిగెడతాయని పేర్కొన్నారు సీపీఐ పార్టీ మార్క్సిజమ్ లెనిజం పునాదులపై ఆవిర్భవించిందని సమాజంలో అంతరాలు లేని సమాజ స్థాపన కోసం నిర్విరామ పోరాటం చేసి ఉందని భూమిలేని నిరుపేదలకు భూమి కావాలని ఇండ్ల స్థలాల కోసం రేషన్ కార్డుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు కరీంనగర్ నగరంలో అనేక భూ పోరాటాలు చేసి వేలాది మందికి ఇండ్లు ఇప్పిచ్చిన చరిత్ర సీపీఐదని చింతకుంట రేకుర్తి బద్దిపల్లి గ్రామాల్లో ఎంతోమంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడంలో సీపీఐ క్రియాశీలకపాత్ర వహించిందని నాటి పోరాట పటిమను పునికి పుచ్చుకొని రానున్న కాలంలో పేదలకు ఇండ్లు దక్కేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు కరీంనగర్ నగరంలో ప్రభుత్వ




భూములన్నీ కొందరు రాజకీయ నేతలు కార్పొరేటర్ల కను సన్నుల్లో ఉన్నాయని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బయటికి తీసి పేదలకు పంచేందుకు సీపీఐ కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు కరీంనగర్ నగరంలో జరిగిన స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి రాజ్యమేలిందని అవినీతిపై పాలక ప్రభుత్వాలు నోరు మెదకపోవడం సిగ్గుచేటని అన్నారు తీగల వంతెన మానేరు రివర్ ఫ్రంట్ లలో కోట్ల రూపాయలు దోపిడీ జరిగిందని పాలకవర్గం పూర్తిగా దోపిడీ చేసిందని దీనిపై కాంగ్రెస్ పార్టీ సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కోరారు అన్ని డివిజన్లలో పార్టీ ప్రజాసంఘాల విస్తరణకై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని అన్నారు కూడు గూడు నిడ వైద్యం విద్య అందరికీ అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాయం అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్లు దోచిపెడుతుందని ఒకవైపు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ మోడీ ప్రభుత్వం అరాచకవ్యవస్థ నడిపిస్తుందని స్వయంగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా 2026లో నక్సలిసాన్ని అంతచేస్తామని చెప్పడం చూస్తుంటే ప్రజాస్వామ్యంపై వారికి ఏ విధమైన నమ్మకాలు ఉన్నాయో అర్థం అవుతుందని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమర శంక%శీ% పూరించాలని అన్నారు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సీపీఐ పార్టీ దేశంలో పుట్టి 100 సంవత్సరాలు అడిగు పెట్టిందని 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ ఈ దేశంలో ఒక సీపీఐ మాత్రమేనని ఆయన అన్నారు దేశంలో 11 సంవత్సరాలుగా మోడీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కుల మత వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని దేశంలో అనేక మంది నాయకుల రక్త తర్పణంతో చట్టాలు తీసుకువస్తే వాటిని మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆయన ఆరోపించారు రాబోయే కాలంలో పేద ప్రజలకు అండగా సీపీఐ కార్యకర్తలు నిలవాలని రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేసిందని అన్ని వ్యవస్థలు అవినీతి దోపిడీ పెరిగి పోయిందని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ను ప్రజలు ఎన్నుకున్నారని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఇచ్చిందని వెంటనే వాటిని అమలు పరిచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచకుంటే రానున్న కాలంలో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు నగరంలో అసైన్డ్ పరంపోగు శిఖం భూములు కొంతమంది రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లో ఉన్నాయని వీటిని ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకోవాలని ఆయన కోరారు ఈసమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు కిన్నెర మల్లమ్మ కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ పంజాల శ్రీనివాస్ నలువాల సదానందం సాయవేణి రాయమల్లు శారద బోనగిరి మహేందర్ నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం కొట్టే అంజలి ఎలిశెట్టి భారతి కళ్యాణపు రేఖ సత్యనారాయణ చారి సాంబరాజు తంగేళ సంపత్ నగునూరి రమేష్ ఓరుసు కొమురయ్య భూక్య లక్ష్మి సాధవేని బాలయ్య కాళిదాస్ ఎర్రం యాదగిరి పాల్గొన్నారు.




## డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్

**ఆర్గాన్ న్యూస్, బెల్లంపల్లి, ఏప్రిల్ 18 :** సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీసులు ఈనెల 25 నుంచి కబడ్డీ టోర్నమెంట్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు, డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు. తాండూర్ సీఐ కుమారస్వామి నేతృత్వంలో తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శుక్రవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కుమారస్వామి వివరాలు వెల్లడించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీము లు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చున్నారు. మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఈనెల 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారు. యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చున్నారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని కార్యక్రమాన్ని , పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తాండూర్ మాదారం కన్నెపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్ సౌజన్య గంగారాములు పాల్గొన్నారు.




## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చర్యలు మానుకోవాలి

- మేం బిసిలను భుజాలపై మోస్తుంటే.. మీరు ఎస్సీలను పాదాల వద్ద పెట్టి అవమానం చేస్తే ఊరుకునేది లేదు
- డా.ముప్పారం ప్రకాశం సాహసం రాష్ట్ర అధ్యక్షులు

**ఆందోల్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరుస్తుంటే చూస్తూ ఊరుకోమని.. మేం బిసి మహనీయుల పోరాట చరిత్ర వారి ఆశయాలను భుజాలపై వేసుకుని ముందుకు తీసుకుపోతుంది మేము మాత్రమే అని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పారం ప్రకాశం అన్నారు. సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలంలోని భూత్కూర్ గ్రామంలో" ప్రపంచ మేధావి" భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం మాట్లాడుతూ – ఈ దేశంలోని బహుజన మహనీయుల ఆశయాలను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఈ దేశ ప్రతి పౌరుడికి ఉందని,కానీ కేవలం ఎస్సీ కులాల ప్రజలే బీసీ మహనీయుల చరిత్రను ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంటే ఎస్సీ మహనీయులను అవమాన పరచడం సరైనది కాదన్నారు. ఈ దేశ ప్రజల కోసం పోరాటం చేసిన మహెూన్నతులు గౌతమబుద్ధుడు, సామ్రాట్ అశోకుడు బసవేశ్వరుడు ఛత్రపతి శివాజీ సాహూ మహారాజ్ మహాత్మ జ్యోతిరావు పూలే పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న ముదిరాజ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బాబుజగ్జీవన్ రామ్, కాన్షీరాం ఇలా ఎందరో మహానుభావులు సమ– సమాజ మార్పు కోసం వారి జీవితమే త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తులు వారిని ఈ చరిత్ర తెలియని కొంత మంది బీసీలు మనువాదం చేతిలో కీలుబొమ్మలై బహుజన జాతుల మధ్య అంతరాలు సృష్టించే ప్రయత్నం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని, రాజ్యాంగానికి లోబడి ఉన్నాం కాబట్టే మీ ఆగడాలు పెరిగిపోతున్నాయని తక్షణం బహుజన వర్గాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెూప్ న్యూరో హాస్పిటల్ యజమాని డా. కృష్ణ మూర్తి, డిక్కీ నాయకులు రాహుల్ కిరణ్, ప్రముఖ న్యాయవాది మాతంగి చిరంజీవి, కేవిపిఎస్ మానిక్యం, మాల మహానాడు అధ్యక్షులు అందోల్ మల్లేశం నాయకులు ముప్పారం పద్మారావు, తంపులూరి రమేష్ పల్లే కిరణ్ కుమార్ బి.హరీష్ ప్రసాద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్‌లో అవకతవకలు!

- చట్టవిరుద్ధంగా చెల్లింపులు
- మాజీ మేయర్ సునీల్ రావు ఆగ్రహం

**కరీంనగర్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18:** కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల్లో తీవ్ర అవకతవకలు నాణ్యత లోపాలు అక్రమ చెల్లింపులు జరుగుతున్నాయని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు శుక్రవారం బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన రివర్ ఫ్రంట్ పనులను తీగల వంతెనను సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 546కోట్ల రూపాయలతో ప్రారంభమైన ప్రాజెక్టులో ఇప్పటివరకు 226కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయనీ కానీ పనుల నాణ్యత చాలా తక్కువగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 16 దఫాల్లో ఏజెన్సీ కాంట్రాక్టర్‌కు రూ 220కోట్లు చెల్లించారని తెలిపారు. బండరాళ్ల తొలగింపుపై రూ 30కోట్ల బిల్లు వేసిన తీరు విచారకరం అని అన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా పనులు

ప్రాజెక్టులో పలుచోట్ల నిబంధనలను ఉల్లంఘిస్తూ పనులు జరగడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు డ్యాంలో మట్టి తవ్వకూడదని నిబంధన ఉన్నా అదే మట్టి వాడి కట్టలు వేసి రూ 55కోట్ల బిల్లులు వేసారని ఆరోపించారు అలాగే డ్రైనేజీ వ్యవస్థ లేకుండా నదిలో నేరుగా కలుపుతున్న తీరును ఆయన తప్పుబట్టారు ఇది పూర్తిగా ఎన్జీటీ నిబంధనలకు వ్యతిరేకమని తెలిపారు.

### ప్రభుత్వ స్పందనపై విమర్శలు

ఇంతమంది అధికారులు ఉండగానే పనుల పర్యవేక్షణ లేకుం



డా నాణ్యత లోపాలతో సాగుతున్న పనులపై ప్రభుత్వ పెద్దలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు బిల్లుల నమోదు అధికారుల దృష్టిలోనో లేక కాంట్రాక్టర్ అభిప్రాయంతో జరుగుతోందో అర్థం కావడం లేదన్నారు.

### ప్రత్యేక విచారణకు డిమాండ్

మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల్లో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు ప్రజల డబ్బుతో జరుగుతున్న ప్రాజెక్టును నిర్వీర్యం చేయడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

### ప్రజల ఆకాంక్షలకు తూట్లు

పర్యాటక ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన మానేరు రివర్ ఫ్రంట్ పనుల తీరుతో ప్రజలు తీవ్రంగా నిరాశ చెందుతున్నారని తెలిపారు రూ 220కోట్లు ఖర్చు చేసినా మార్పు కనిపించకపోవడం విచారకరమని వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.




## సంగారెడ్డిలో జగ్గారెడ్డి ర్యాలీ

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- అంబేద్కర్ రాజ్యాంగం వల్లే మోడీ అమిత్ షా లకు పదవులు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** ఈ రోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే ఆలాంటి చట్టాలు తీసుకువచ్చిన అంబేద్కర్ మహనీయుడి చలవే నని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గుర్తు చేశారు.సంగారెడ్డి నుండి మొదలుకొని డిల్లి వరకు దేశ ప్రజలందరూ క్షేమంగా ఉన్నరాంటే ఆనాడు చేసిన చట్టాలే కారణం అనే విషయం మరువకూడదు అని తెలియజేశారు. దేశ ప్రజలందరూ సమానత్వం సాధించాలని స్వాతంత్ర్యంగా స్వేచ్ఛగా ఆర్థిక సమానత్వం ఉండాలని ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో చట్టాలు చేశారని ఈ రోజు ఆర్థిక స్వేచ్ఛ భద్రత స్వతంత్రంగా స్వేచ్ఛ గా జీవిస్తున్నారంటే బిఆర్ అంబేద్కర్ చేసిన రాజ్యాంగమే కారణం అని తెలియజేశారు. ఈ రోజు ప్రధాన మంత్రి గా మోడీ ఉన్నా, హెూం మంత్రి గా అమిత్ షా ఉన్నా దానికి కారణం బిఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కే కారణం అని తెలియజేశారు. పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానించేలా అమిత్ షా వ్యవహరించిన్నప్పుడు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారి నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని,అయినా ఇంతవరకు బీజేపీ నాయకులు గాని మోడీ అమిత్ షా లు గాని క్షమాపణ చెప్పలేదని గుర్తుచేశారు. అంబేద్కర్ భగవంతుడా అని పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించాడు అందుకు నిరసనగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలను చేపట్టిందని బీజేపీ నేతలకు సిగ్గులేదా అంబేద్కర్ ను అవమానిస్తారా? క్షమాపణ చెప్పారా? అంటు అమిత్ షా మోడీ లు క్షమాపణ చెప్పేవరకు కాంగ్రెస్ పార్టీ వదలదు అని తెలియచేసారు. త్వరలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సహకారంతో అన్ని పనులు చేసి తిరుస్తారన్నారు.




## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను సోషల్ మీడియాలో అవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ పోస్ట్ పెట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆందోళన చేశారు. అనంతరం డి.ఎస్.పి కి సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నాయకులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇన్స్టా గ్రామ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చత్రపతి శివాజీ కాళ్లు మొక్కుతున్నట్టుగా పోస్టులు పెట్టినారని చత్రపతి శివాజీ కాలంలో అంబేద్కర్ లేదని శూద్ర కులానికి చెందిన చత్రపతి శివాజీ ప్రజామోద పాలన కొనసాగించారని కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్షకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా ఈ దేశానికి రాజ్యాంగం అందించిన మహా గొప్ప మేధావి మహనీయుడని ఆయనను ఇలా కించపరుస్తూ పోస్టులు పెట్టడం అంబేద్కర్ అభిమానులను దళితులను అవమానపరిచినట్టేనని ఇలాంటి ఘటనకు పాల్పడ్డ సంఘవిద్రోహక శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

- కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేసినా, పోస్ట్ లు పెట్టినా చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవు
- ఏ సమయంలోనైనా ఈ నెంబర్ 8712656777 కు కాల్/మెసేజ్ ద్వారా సమాచారం అందించవచ్చు
- వివిధ కుల సంఘాల నాయకులతో పీస్ మీటింగ్
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** సంగారెడ్డినాడు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లాలోని వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులతో పీస్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.డా. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యంగ నిర్మాత ఆయన ఏ ఒక్క కులానికి మతానికి ప్రాంతానికి పరిమితమైన వారు కాదని ఆయన భారత దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు సైతం మార్గదర్శకంగా నిలిచారని ఎస్పీ గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఎవరైన చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. వివిధ సంఘాలకు చెందిన పెద్దలు గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి కమ్యునిటీ ప్రశాంతత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అంధించడం జరుగుతుందని అన్నారు. కృత్రిమ మేధస్సు అందుబాటులో ఉన్న ప్రస్తుత రోజుల్లో ఏఐ ఉపయోగించి మనం చేసే పనిని సులభతరం చేసుకుంటున్నాం కానీ కొందరు యువత ఏఐ ని చెడు మార్గాలలో వినియోగిస్తూ లేనిది ఉన్నట్టుగా వికృత ఫోటోలు తయారు






చేసి సోషల్ మీడియా ద్వారా పోస్ట్ లు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు అని అలాంటి వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదని జిల్లా ఐటి సెల్ నుండి సోషల్ మీడియా పై నిరంతరం మానీటరింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. పై చర్యలకు పాల్పడిన అల్లరిమూకలపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే హిస్టరీ షీట్లను ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. అదే విధంగా నేరస్తులను శిక్షించేందుకు ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు. ప్రతి ఒక్కరు చట్టంలో పొందుపరిచిన నిబంధనలు పాటిస్తూ నడుచుకోవాలని అన్నారు. అట్టి వ్యక్తులను శిక్షించడానికి చట్టం ఉందని పై వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించవల సిందిగా సూచించారు. సమాజం శాంతి కోసం కృషి చేసే వారికి సహయం చేయడానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళల ముందుంటుందని ఆదేవిధంగా చట్టానికి వ్యతిరేకంగా నడుస్తూచట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారితో కటువుగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ పీస్ మీటింగ్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ ఎస్బీ డీసీఆ ర్బీ ఇన్స్పెక్టవర్స్ విజయ్ కృష్ణ రమేష్ వివిధ సంఘాల నాయకులు అతిమెల మాణిక్యం కూన వేణుకొండాపురం జగన్ పి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

- విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి
- సూర్యాపేట ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోని, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్రానికి, దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నది, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ పెట్టి, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమ త్తంగా ఉండాలి అని విజ్ఞప్తి చేశారు నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్ళ, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిది అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని కోరినారు.

ఆర్గాన్ న్యూస్

8

తెలంగాణ
శనివారం
19 ఏప్రిల్ 2025

www.organnews.in
organ.today@gmail.com
@organnews

# ప్రాంతీయం



## భగవద్గీతకు యునెస్కో గుర్తింపు సంతోషకరమైన వార్త

### - పవన్ పోస్ట్

**అమరావతి, ఏప్రిల్ 18 :** యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్ లో భగవద్గీత, భరతముని నాట్య శాస్త్రాలకు చోటు దక్కడంపై డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు చేశారు. మన సంస్కృతి మన దేశానికి ఆత్మ లాంటిదన్నారు. ఈ సంస్కృతి ఎన్నడూ గుర్తింపు కోరుకోలేదని.. మానవాళికి మంచిని అందించడమే దాని ఉద్దేశం అన్నారు. ఇప్పుడు యునెస్కో మన సంస్కృతిని గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశం సనాతన ధర్మానికి శాశ్వత చిహ్నంగా, ఆధ్యాత్మిక సత్యానికి అమర మార్గదర్శిగా ఉందని చెప్పుకొచ్చారు. భగవద్గీత ప్రపంచానికే మార్గదర్శి.. వేల ఏళ్ల నాటి నాట్య కళకు భారత దేశం ప్రతీక. నాగరికతను నేర్పించిందే మన భగవద్గీత. మన నమ్మకాలను, వ్యవస్థలను పెంచడానికి ఈ గుర్తింపు చాలా అవసరం. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా మన ధర్మం గురించి చేస్తున్న కృషి వల్లే ఇది సాధ్యం అయింది. మన దేశ కల్చర్ శాఖ కూడా దీని వెనకాల ఉంది. ఇది మనందరికీ గొప్ప విషయం' అంటూ తెలిపారు పవన్ కల్యాణ్. ఆయన చేసిన టీట్ కొద్ది క్షణాల్లోనే వైరల్ అయిపోయింది.

## కూటమిలో స్వల్ప విభేదాలు సహజమే

### మంత్రి టిజి భరత్ వెల్లడి

**అనంతపురం, ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న విభేదాలు ఉన్నట్టు.. కొన్నిసార్లు బహిర్గతం అవుతూనే ఉంది.. రాష్ట్రస్థాయిలో ఉన్న విభేధాలు తెరపైకి రాకపోయినా.. కొన్ని జిల్లాలు, ప్రాంతాల్లో పలు సందర్భాల్లో గొడవలకు దారి తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి.. అయితే, కూటమిలో విభేదాలపై మంత్రి టీజీ భరత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. ఇంఛార్జ్ మంత్రిగా అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్డీఏ పార్టీల మధ్య చిన్న, చిన్న విబేధాలు సహజం అన్నారు.. ఇవన్నీ ఒక కుటుంబంలో సభ్యుల మధ్య జరుగుతున్నవే.. అవన్నీ చర్చించుకుని అందరం ఐక్యంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కొన్ని సమస్యల్ని కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. అయితే, వైసీపీ నుంచి వచ్చే వారిని పార్టీల్లో చేర్చుకునే వాటిపై వివాదం ఉందన్నారు. కానీ, మా ఎన్డీఏ పార్టీలు అన్నీ కలిసి చర్చించుకున్న తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు.. ఇక, జూన్ లోగా నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తవుతుంది.. నామినేటెడ్ పోస్టుల విషయంలో చిన్న, చిన్న అసంతృప్తులు సహజమే అన్నారు.. అవన్నీ పార్టీలో చర్చించుకుని పరిష్కరించుకుంటామని వెల్లడించారు. మరోవైపు.. టీటీడీ ఎస్వీ గోశాల వ్యవహారంపై స్పందించిన మంత్రి.. పనిలేని వారే గోశాల గురించి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. తిరుమల గోశాలలో ఎలాంటి నిర్లక్ష్యం లేదు.. సహజంగా ఎక్కడైనా గోశాలలో ఆవుల సహజ మరణాలుంటాయి అని పేర్కొన్నారు.

## టిటిడి ప్రతిష్టను దిగజార్చకండి

### గోశాల వ్యవహారంలో రాజకీయాలు తగవన్న నారాయణ

**అమరావతి, ఏప్రిల్ 18 :** తిరుపతిలో గోశాలలో ఆవుల మృతిపై వైసీపీ, కూటమి నేతల మధ్య రాజకీయ దుమారం రేగింది. ఈ వివాదంపై సిపిఐ కార్యదర్శి నారాయణ స్పందించారు. 'అందరికి చేతులెత్తి జోడిస్తున్నాను, గోశాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దు. హైడ్రామా సృష్టించి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దన్నారు. టీటీడీపై రాద్ధాంతం మానుకోండి. రాజకీయ రాద్ధాంతం జరిగితే ప్రతిష్ట దిగజారే అవకాశం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా. న్యాయవ్యవస్థను ధ్వంసం చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. ఆర్ఎస్ఎస్ వ్యక్తులను గవర్నర్‌లుగా చేసి రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్‌దే పెత్తనంలా మారింది. గవర్నర్‌ల నిర్ణయాలపై పలు రాష్ట్రాల సీఎంలు కోర్టును ఆశ్రయించారు. గవర్నర్ల నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం సరైన పద్ధతి కాదు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఫీజు రీయింబర్స్ ఆలస్యం ప్రభుత్వ క్రిమినల్ చర్యగా భావించాలి. లక్షల మంది విద్యార్థుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# త్వరలో భూభారతికి టోల్‌ఫ్రీ నెంబర్

- పైలేట్ ప్రాజెక్టు గా వెంకటాపూర్ మండలం
- పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూ భారతి
- పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం
- గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ములుగు ప్రతినిధి, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18:** గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ –బి లో పెట్టిన18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020 ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025– భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం సిసిఎల్ఎ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. నాయకుల స్వార్థం కోసం గాని వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహి తంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### తల్లీ బిడ్డకు ఉన్న సంబంధమే.. భూమికీ రైతుకు.. సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధమో భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.

ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ.. భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ ఆర్డిఓ జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందునరు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్ ఆర్ డి ఓ వెంకటేష్ జిల్లా అధికారులు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు కళాకారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి సీతక్క.. గజమాలతో ఘన స్వాగతం

- 2000 వేల బైక్ లతో గట్టమ్మ నుండి వెంకటాపూర్ మీదుగా సాగిన బైక్ ర్యాలీ
- ములుగు జిల్లా వెంకటాపురంలో భూభారతి అవగాహన సదస్సు
- భూ భారతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**ములుగు జిల్లా, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18:** భూభారతి సదస్సులో ప్రసంగించిన మంత్రి సీతక్క భూభారతి చట్టంతో రైతుకు తన భూమిపై యాజమాన్య హక్కు దక్కనుంది. తల్లికి బిడ్డకు మధ్య ఉన్న సంబంధమే, రైతుకు భూమికి మధ్య ఉంటుంది. 10 ఏళ్లలో ధరణి సమస్యతో అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు. ధరణి కారణంగా యాజమాన్య హక్కులు కోల్పోయిన అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారులను బెదిరించి వేలాది ఎకరాలను ఒక సామాజిక వర్గం కొల్లగొట్టింది. ధరణి పేరుతో దగా చేసింది ములుగు నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొన్నారు. తనది కాని భూమికి రైతుబంధు పేరుమీద వేల రూపాయలు పొందాడు. రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చి ప్రజాదనాన్ని కొల్లగొట్టాడు. అధికారులను బెదిరించి తమ పేరు మీదికి భూములు మార్చుకున్నారు. ఇప్పుడు ఆ అధికారుల పై బెదిరింపులకు దిగుతున్నారు. అందుకే రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం. రైతుకు ధైర్యాన్ని ధీమాను ఇచ్చే భూభారతి చట్టాన్ని తెచ్చిన సీఎంకి పొంగులేటి శీనన్నకు ధన్యవాదాలు. భూ భారతి అవగాహన సదస్సుకు వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు ములుగు జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

### భూమి అంటే ఆత్మ గౌరవం

భూమి అంటే ఆదాయ వనరే కాదు భూమి అంటే అధికారం ఆత్మగౌరవం అందుకే భూమిపై అన్నదాతలకు హక్కు కల్పించేందుకు భూ భారతి చట్టం తీసుకొచ్చాం. ఈ చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేసి రైతులకు న్యాయం చేయాలి. క్షేత్రస్థాయిలో విచారణ చేసి అసలైన హక్కుదారులకే పట్టా బుక్కులు ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అన్నదాతకు అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇక కాలంలో పంట రుణాలను మాఫీ చేశాము సన్న వడ్లకు కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం. మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం ఒక్కో వ్యక్తికి సన్న బియ్యం పంపిణీ ద్వారా నెలకు 300 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాకుండా ఆర్టీసీ బస్సులను అప్పజెప్పాము ఒక ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాము ఒక ములుగు నియోజకవర్గంలోని 400 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు దక్కాయి. భూభారతి చట్టంతో రైతుల బాధలు పోయాయి. భూమి పోతుందన్న భయాలు లేకుండా అన్నదాతలు ఇక నిశ్చింతగా ఉండొచ్చు ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాయిల్డ్ రైస్ మిల్లర్లతో బకాయిలపై సమీక్ష

- పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలి
- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**ఆర్గాన్ న్యూస్, మంచిర్యాల, ఏప్రిల్ 18 :** మంచిర్యాల జిల్లాలో 2024–25 యాసంగి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైస్ మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న బియ్యంకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లకు గతంలో కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలకు సంబంధించి పాత బకాయిలు లేకుండా పూర్తి చేయాలని, బ్యాంక్ గ్యారంటీలు వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో ఈ సీజన్లో ధాన్యం కేటాయించడం జరుగదని తెలిపారు. ధాన్యం దిగుమతి ఎలాంటి కోతలు లేకుండా చేయాలని తెలిపారు. రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరాభివృద్ధి






- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో 16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం వన్ టౌన్, ఆర్గాన్ న్యూస్, ఏప్రిల్ 18 :** ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు 100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాలన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్ర జలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొ ల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నర సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, ఇతర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్న ప్రభుత్వం

- రతన్ టాటా భారతరత్నకు అర్హుడు
- టాటా విగ్రహావిష్కణలో రఘురామ

**గుంటూరు, ఏప్రిల్ 18 :** కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్నామని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు అన్నారు. ప్రభుత్వాన్ని గాడిలో పెట్టి, ఒక్కో సమస్యను అధిగమించే ప్రయత్నంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. శుక్రవారం)రతన టాటా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘురామ పాల్గొని మాట్లాడారు. గుంటూరులోని లాంలో ఓ స్థిరాస్థి సంస్థ నూతన వెంచర్‌లో రతన్ టాటా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది అన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని తెలిపారు. దేశానికి, ప్రజలకు రతన్‌టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాసినట్లు– రఘురామ గుర్తుచేశారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని రఘురామ అభినందించారు. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదు గొప్ప మానవతావాదని అభివర్ణించారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని ప్రశంసించారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని అందరి కోరిక అని రఘురామకృష్ణరాజు చెప్పారు. ఈ విషయంపై తాను నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశానని రఘురామకృష్ణరాజు చెప్పారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. టీడీపీ నేత కోడెల శివప్రసాదరావుతో తనకు సన్నిహిత సంబంధం ఉందని చెప్పారు. టీడీపీ హయాంలో మాజీ స్పీకర్ కోడెలపై వైసీపీ నాయకుల చిల్లర మాటలను తాను వ్యతిరేకించానని గుర్తుచేశారు. ఇలా తాను వ్యతిరేకించటంతో జగన్ తనను దూరం పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

www.organnews.in
organ.today@gmail.com
@organnews

తెలంగాణ
శనివారం
19 ఏప్రిల్ 2025
9

ఆర్గాన్ న్యూస్

# డిప్యూటి సిఎం పవన్ పెద్ద మనసు

- గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు
- కాళ్లకు చెప్పులతో కనిపించిన గిరిజనులు



**అమరావతి, ఏప్రిల్ 18 :** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెదపాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగంగా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందకీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందుకున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పవన్ సర్ వచ్చి మా పోరాటాలను గుర్తించారు. మరే ఇతర నాయకుడు మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్‌తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు గురువారం ప్రతి ఇల్లు తిరుగుతూ వాటిని పంపిణీ చేశారు. తమ కష్టం తెలుసుకొని.. చొరవ తీసుకొని తీర్చిన పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.



# బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిసేధం

## సమగ్రచట్టం తెస్తామన్న మంత్రినారా లోకేశ్

**అమరావతి, ఏప్రిల్ 18 :** బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.

# మద్యం విక్రయాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు

- అందుకు కర్త,కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి
- లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయసాయిరెడ్డి

**విజయవాడ, ఏప్రిల్ 18 :** గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు- చేసి.. కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు 3 గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మ-రోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డా. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా? అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటు-న్నారు. నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ- ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంపై దాడే

- వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమే
- సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విమర్శలు

**విజయవాడ, ఏప్రిల్ 18 :** న్యాయవ్యవస్థపై ముఖ్యంగా సుప్రీం తీరుపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. జడ్జీలకు బాధ్యత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. సుప్రీంకోర్టు తాజా తీర్పు రాష్ట్రపతిని ఆదేశిస్తోందని. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని కామెంట్ చేశారు.. అయితే, ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో అధికారంలో ఉన్న పెద్దలు న్యాయవ్యవస్థ పై దాడి చేస్తున్నారు.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం.. రాష్ట్రాల గవర్నర్ల పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆయనకు నచ్చడం లేదు.. దేశంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.. ?వక్ఫ్ లో ఇతర మతస్తులను పెట్టొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగం పై దాడిగా పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు పై సొలిసిటర్ జనరల్ కూడా సుప్రీంకోర్టును అవమానించే పద్ధతిలో మాట్లాడుతున్నారు.. ప్రమాదకరమైన వక్ఫ్ బిల్లు పాస్ కావడానికి టీడీపీ కారణమవ్వడం దురదృష్టకరం అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి చంద్రబాబు, నితీష్ కుమార్.. దేశవ్యాప్తంగా చిచ్చు పెట్టారు.. చంద్రబాబు ఇచ్చిన సవరణలను ఆమోదించకపోయినా.. ఎందుకు బిల్లుకు మద్దతు తెలిపారు? అని నిలదీశారు.. చంద్రబాబు తన స్వార్థ రాజకీయాలు పక్కన పెట్టాలని సూచించారు. ఏపీలో కామెడీ రాజకీయం నడుస్తోంది.. రకరకాల కారణాలతో గోశాల ఆవులు చనిపోయుండొచ్చు.. దానికి అంత చర్చ దేనికి..? ఆవుల మృతి పై కరుణాకర్ రెడ్డి చేసిన సూచనలు తీసుకుంటే తప్పేముంది? కూటమి పార్టీలన్నీ కలిసి పక్కా కామెడీ ట్రాక్ నడిపిస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు పారదర్శకంగా వ్యవహరించాలని రామకృష్ణ సూచించారు .. రాజధాని అప్పులకు కేంద్రమే ష్యూరిటీ ఇస్తుందని.. చివరకు హడ్కో, వరల్డ్ బ్యాంక్, ఏషియన్ బ్యాంకు నుంచి అప్పులు తెచ్చారన్న ఆయన.. జర్మనీ సంస్థ నుంచి ఐదువేల కోట్లు- అప్పుతెచ్చారు.. అమరావతి కోసం 62 వేల కోట్లు అప్పులు తెచ్చారు .. ఈ అప్పుల్లో కేంద్రం ఏమైనా గ్రాంట్ ఇచ్చిందా..? ఈ అప్పును కేంద్రం చెల్లిస్తుందా..? అని ప్రశ్నించారు. సెల్ఫ్ స్టసైనబుల్ ప్రాజెక్ట్ అని చెప్పి మరో 44 వేల ఎకరాలు తీసుకోవాలని చూడటమేంటి..? అని నిలదీశారు.. సీఎం సొంతజిల్లా చిత్తూరులో అన్నీ మూతపడ్డాయి.. కడప స్టీల్ ఫ్యాక్టరీ గురించి చంద్రబాబు మాట్లాడటం లేదు.. 26 జిల్లాల్లో అత్యధికంగా వలసలున్న జిల్లా కర్నూలు.. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ఎవరడిగారు నిన్ను.. మే2వ తేదీ మళ్లీ ప్రధాని రావడం దేనికి? అంటూ సీఎం చంద్రబాబుపై సీపీఐ కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నల వర్షం కురిపించారు.

# యుద్ధం ముగించలేకపోతే.. అమెరికా ఇక పట్టించుకోదు


## ఉక్రెయిన్‌కు హెచ్చరికలు



**ఉక్రెయిన్ :** ఉక్రెయిన్ యుద్ధం ముగించడం సాధ్యంకాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చి చెప్పారు. తాజాగా పశ్చిమాసియాకు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో కలిసి ఆయన ఐరోపా, ఉక్రెయిన్ నాయకులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇది మా యుద్ధం కాదు. మేము మొదలు పెట్టలేదు. గత మూడేళ్ల నుంచి ఉక్రెయిన్‌కు అమెరికా సాయం చేస్తోంది. ఇక దానిని కూడా ముగించాలని మేము భావిస్తున్నాం. ఎందుకంటే.. ఇది మా యుద్ధం కాదు. అధ్యక్షుడు ట్రంప్ దాదాపు 87 రోజులపాటు అత్యున్నత స్థాయిలో ఈ యుద్ధానికి ఓ ముగింపు తెచ్చేందుకు యత్నించా రు. ఇక ఈ యుద్ధానికి ముగింపు సాధ్యమా.. కాదా అన్న విషయం మేము తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఇరుపక్షాలతో చర్చలు జరుపుతున్నాం" అని రూబియో చెప్పారు. ఇరుపక్షాల మధ్య సంధి కుదిర్చేందుకు ట్రంప్ ఆసక్తిగా ఉన్నా.. ఆయనకు ప్రపంచంలో ఇతర ప్రాధాన్యాలు కూడా ఉన్నాయని రూబియో వివరించారు. దీనిలో పురోగతి కనిపించకపోతే ఆయన దీనిని వదిలేసి ముందడుగు వేస్తారన్నారు. ఇక వారాలు, నెలలపాటు అమెరికా దీనికోసం ప్రయత్నిస్తుందదన్నారు. తాజాగా ఐరోపా నేతలతో భేటీ సందర్భంగా ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి తొందరలోనే ఇది సాకారం కావచ్చని పేర్కొన్నారు. అమెరికా ఓ శాంతిఒప్పందం ముసాయిదా తయారుచేసి ఐరోపా నేతలకు వెల్లడించింది. వారినుంచి సానుకూల స్పందనలు వచ్చినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇక దీనినే మార్కో రూబియో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్‌కు వెల్లడించారు. మరోవైపు వచ్చే గురువారం ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందం చేసుకోనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "మా అమెరికన్ భాగస్వాములతో మెమోరాండం ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేసినట్లు ప్రకటించడానికి సంతోషిస్తున్నాం. ఈ ఒప్పందం ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యం, దేశ పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ఆధునికీకరణ, వ్యాపారాలలో మద్దతు, కొత్త ఆర్థిక అవకాశాల సృష్టికి పెట్టుబడులు వంటి వాటికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాం" అని ఉక్రెయిన్ ఆర్థిక మంత్రి ఓ ప్రకటనలో ధ్రువీకరించారు.

# మద్యం కుంభకోణం..

## సిట్ విచారణకు హాజరైన రాజ్ కసిరెడ్డి తండ్రి




**విజయవాడ:** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పాత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి (రాజ్ కసిరెడ్డి) తండ్రి ఉపేందర్‌రెడ్డి మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. గురువారం ఉపేందర్‌రెడ్డి సిట్ ఎదుట హాజరవగా.. సుమారు 6 గంటలపాటు అధికారులు విచారించారు. రాజ్ కసిరెడ్డి ఆచూకీ, ఆర్థిక లావాదేవీలు, ఆయనతో సంబంధాలున్న వ్యక్తుల గురించి ఆరాతీశారు. సిట్ అధికారులు ఏమడిగినా తనకేమి తెలియదని, గుర్తులేదని ఉపేంద్రరెడ్డి సమాధానాలిచ్చారు. దీంతో ఆయనను శుక్రవారం మరోసారి విచారించారు.

# వైఎస్ జగన్ కేసులో ఈడీ దూకుడు

- రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్
- ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్లు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. 2009- 2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగిం చారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ది పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టిందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

# కాకాణి ఎక్కడున్నా బయటకు రావాలి

- వీధిభాష మాట్లాడడం జగన్‌కు సరికాదు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 18 :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. గత నెలరోజులుగా పరారీలో ఉన్నారు. ఆయన కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఏపీ ఇలా తదితర ప్రాంతాల్లో పోలీసుల వేట కొనసాగు తూనే ఉంది.. బంధువులు, స్నేహితుల నివాసాలపై కూడా నిఘా పెట్టారు పోలీసులు.. అయితే, కాకాణి ఆచూకీ చెబితే బహుమతి ఇస్తాను అంటూ బంపరాఫర్ ఇచ్చారు మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడున్నాడో తెలియడం లేదు.. నేను ఆఫర్ ఇస్తున్నాను.. వైసీపీ వాళ్లు కానీ ఎవరైనా కావచ్చు ఆయన ఆచూకీ తెలిపితే కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని ఆలోచిస్తున్నా అని ప్రకటించారు.. అందరూ ముందుకు రండి.. కాకాణి ఆచూకీ తెలపాలని కోరారు.. పోలీసుల చొక్కాలు విప్పు తానని అన్నాడు.. సవాళ్లు విసిరారు.. తొడలు కొట్టారు.. ఇప్పుడు ఎక్కడున్నారు..? పిరికి పందలా దాక్కున్నారు..! అంటూ కాకాణిపై ఘాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్య లు చేశారు.. గతంలో నాకు విదేశాలలో ఆస్తులు.. విదేశీ బ్యాంకులలో ఖాతాలు న్నట్టు తప్పుడు పత్రాలు విడుదల చేశారు.. ఆ కేసులో రెండు నెలల పాటు- దాక్కున్నారు.. సుప్రీంకోర్టు ఇచ్చిన కండిషన్ బెయిల్ తో బయటకు వచ్చారు.. ఇక, వైసీపీ ప్రభుత్వం రాగానే దోపిడీకి పాల్పడ్డారు.. నాపై తప్పుడు కేసులు పెట్టారు అని మండిపడ్డారు.. కాకాణి మాట్లాడిన భాష సరికాదు అని హితవు పలికారు.. అలాగే వల్లభనేని వంశీ కూడా.. జగన్ కు ఏమాత్రం మానవత్వం ఉన్నా వల్లభనేని వంశీ మాట్లాడినప్పుడే చర్యలు తీసుకోవాల్సిందని సోమిరెడ్డి అన్నారు.. ముఖ్య మంత్రిగా పనిచేసిన జగన్ కూడా పోలీసులపై మాట్లాడిన బాష సరికాదు.. అంత దిగజారి పోతారనుకోలేదన్నారు. కాకాణి దర్శనమిస్తే చూడాలని ఉంది.. చాలా రోజులైంది.. మంత్రులుగా పనిచేసిన వాళ్లు ఇలా పిరికివాళ్లుగా పారిపోతారని అనుకోలేదు అంటూ సెటైర్లు వేశారు.

# యెమెన్‌పై అమెరికా వైమానిక దాడులు

## 74కి పెరిగిన మృతులు

**దుబాయ్:** యెమెన్‌పై అమెరికా గురువారం జరిపిన వైమానిక దాడుల్లో మృతుల సంఖ్య 74కు పెరిగింది. కీలక చమురు పోర్టును లక్ష్యంగా చేసుకుని జరిపిన ఈ దాడుల్లో 171 మంది గాయపడినట్లు హూతీ తిరుగుబాటుదారులు శుక్రవారం వెల్లడించారు. ఎర్ర సముద్ర తీరంలోని కీలక చమురు టెర్మినల్‌పై వైమానిక దాడుల్లో ఇంధన ట్రక్కులు దగ్ధమై ఆకాశంలోకి అగ్నిగోళాలు ఎగిసిపడ్డాయని.. ఈ పరిస్థితి అక్కడ జరిగిన విధ్వంసాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో మార్చి 15న ప్రారంభమైన వైమానిక దాడుల్లో ఇది అత్యంత దారుణమైన ఘటన అని తెలిపారు. ఈ దాడుల్లో పౌరుల మరణాల గురించి మీడియా అడిగిన ప్రశ్నలకు అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ స్పందించేందుకు నిరాకరించినట్లు సమాచారం.



# భారత గోదాంపై దాడి..

## ఉగ్రవాదాన్ని సమర్థించుకునే చర్య : ఉక్రెయిన్

**ఉక్రెయిన్ :** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని భారతీయ ఔషధ కంపెనీ గోదాంపై ఇటీవల క్షిపణి దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడి తాము చేసినది కాదని, ఉక్రెయిన్ క్షిపణి పడి ఉండవచ్చని ఇటీవల భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం పేర్కొంది. దీనిపై తాజాగా న్యూదిల్లీలోని ఉక్రెయిన్ ఎంబసీ స్పందించింది. 'ఉగ్రవాదాన్ని సమర్థించుకునే ఏ చర్య అయినా చట్టపరంగా ఆమోదయోగ్యం కాదు. ఒక సీనియర్ నేరస్థుడు తన నేరాలను ఎప్పటికీ ఒప్పుకోడు. రష్యా వాదనలో విశ్వసనీయత లేదు. ఉక్రెయిన్‌పై వైమానిక దాడుల ప్రణాళికలో భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం పాలుపంచుకున్నట్లు కనిపిస్తోంది. సుమీపై జరిగిన క్షిపణి దాడులు కూడా పొరపాటున జరిగిందని మాస్కో వాదిస్తోంది. దాన్ని యూఎస్ నమ్మేస్తోంది' అని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం పేర్కొంది. గోదాంపై దాడికి సంబంధించి కీవ్‌లోని ప్రాసిక్యూటర్ జనరల్ క్రిమినల్ కేసు నమోదు చేసిందని తెలిపింది. కుసుమ్ అనే కంపెనీకి చెందిన ఫార్మా గిడ్డంగిపై ఇటీవల దాడి జరిగింది. అయితే, పుతిన్ సేనలు కావాలనే భారతీయ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం ఆరోపించింది. పిల్లలు, వృద్ధుల కోసం ఔషధాలు నిల్వ చేసిన గోదాంలపై దాడులు చేస్తోందని విమర్శించింది. భారత్‌తో స్నేహం ఉందని చెప్పే రష్యా, కావాలనే ఇలా దాడులు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించింది. దీనిపై రష్యా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. పౌరులను మానవ కవచాలుగా వాడుకొని నివాస ప్రాంతాల్లో వైమానిక రక్షణ వ్యవస్థలు, రాకెట్ లాంచర్లు, ఫిరంగులు సహా ఇతర సైనిక పరికరాలను మోహరించడం ఉక్రెయిన్ సైన్యానికి పరిపాటిగా మారిందని ఆరోపించింది. భారత్‌కు చెందిన ఆ ఫార్మా గోదాంపై రష్యన్ సాయుధ దళాలు దాడి చేయలేదని స్పష్టంచేసింది. అయితే, ఆ గోదాంపై ఉక్రెయిన్ క్షిపణి పడి ఉండవచ్చని పేర్కొంది.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్ : నిమ్మల

**పాలకొల్లు, ఏప్రిల్ 18 :** మరోసారి అధికారం కోసం జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేసి.. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని అన్నారు. వక్ఫ్ బిల్లుపై వైకాపా ద్వంద్వ వైఖరి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి నిమ్మల పర్యటించారు. పోడూరులో రూ.2.62 కోట్లతో పంటకాల్వల వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయ్యాక విప్ జారీ చేసిన ఘనత జగన్‌దే. నాస్తికుడిని తితిదే ఛైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు. ఆయనకు చెందిన రూ.800 కోట్ల విలువైన షేర్లను ఈడీ సీజ్ చేసింది. దేశంలోని విచారణ సంస్థలన్నీ ఆయన్ని వేలెత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.



## ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ ఫోన్ కాల్

**దిల్లీ:** టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఈ ఏడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది" అని మోదీ రాసుకొచ్చారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూం ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిత్తల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్‌లింక్‌కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు జరిపారు.

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు



**దిల్లీ:** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని అన్నారు. "భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయి" అని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. "ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ– భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే తెన్నూ రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు.

## దిల్లీ పరిపాలనకు తమిళనాడు తలొగ్గదు : స్టాలిన్



**చెన్నై :** తమిళనాడులో 2026లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. దిల్లీ పరిపాలనకు లొంగని ప్రత్యేకత తమిళనాడుకు ఉందని.. భాషా వివాదం నేపథ్యంలో ఇప్పటికే ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఇక్కడ కుదరదని వ్యాఖ్యానించారు. 2026 ఎన్నికల్లో కూడా తమ పార్టీనే అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడుకు నీట్ నుంచి మినహాయింపు ఇస్తామని.. త్రిభాషా సూత్రాన్ని అమలు చేయబోమని అమిత్ షా హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ (పార్లమెంటరీ ఎన్నికల్లో)తో సీట్లను తగ్గించమని చెప్పగలరా అని నిలదీశారు. ఇటీవల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ప్రజలను కించపరిచేలా మాట్లాడారని.. అమిత్‌షా సైతం అదే విధమైన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారమే కేంద్రం, రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని.. ఎవరూ ఎవరికి సబార్డినేట్ కాదని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పేర్కొన్నారని పునరుద్ఘాటించారు. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేయనుంది. 2026లో తమిళనాట అధికారంలోకి వస్తామని భాజపా అగ్రనేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా.. జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ మొదలైన విషయాలపై తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో తీవ్రంగా తలపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం.. కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై విస్తృతంగా పోరాటం చేస్తోంది. దీని కోసం ఇటీవల ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాల స్వయం సాధికారత కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రాల చట్టబద్ధ హక్కులను పరిరక్షించడంతోపాటు కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచడమే ఈ కమిటీ లక్ష్యమని స్టాలిన్ వివరించారు.

## బాదంతో భారతీయులకు ఎంతో మేలు



**న్యూఢిల్లీ :** బాదం అన్ని జాతులవారికీ మంచిదే అయినా భారతీయులకు ఇంకా ఎక్కువ మంచిదని ఫోర్టిస్ ఆస్పత్రి 'మధుమేహ, స్థూలకాయ, కొలెస్ట్రాల్ నియంత్రణ కేంద్రం' ఛైర్మన్ డాక్టర్ అనూప్ మిశ్ర వెల్లడించారు. ఆయన దిల్లీలోని జాతీయ మధుమేహ, స్థూలకాయ, కొలెస్ట్రాల్ ఫౌండేషన్ అధిపతి కూడా. భారతీయులు రోజూ బాదం పప్పు తింటే రక్తంలో చక్కెర స్థాయి తగ్గిపోతుంది. మధుమేహం వచ్చే లక్షణాలున్నవారు (ప్రీ డయాబెటిక్) కూడా రోజూ బాదం తింటే జీవక్రియ (మెటబాలిజం) మెరుగై పరగడుపున చక్కెర స్థాయి, హెచ్‌బీఏ1సి తగ్గిపోతాయని డాక్టర్ మిశ్ర నాయకత్వంలోని అంతర్జాతీయ బృంద అధ్యయనం తేల్చింది. "రోజుకు 50 గ్రాముల బాదం పప్పును పోషక విలువలు గల ఆహారంతో కలిపి తింటూ తగు వ్యాయామం చేస్తే శరీర బరువు పెరగదు. ఉదయాన్నే అల్పాహారంగా బాదం లేదా ఓట్‌మీల్ తీసుకుంటే ప్రోటీన్లు, పీచు పదార్థం సమృద్ధిగా లభిస్తాయి. మధ్యాహ్నం, సాయంత్రాలలో నూనె పదార్థాలు, ఇతర చిరుతిళ్లకన్నా బాదం మేలు. వ్యాయామం అనంతరం బాదం తీసుకుంటే కండరాలు బలిష్టమవుతాయి. రోజూ బాదం తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. డయస్టోలిక్ రక్తపోటు తగ్గుతుంది. ఉదరంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది" అని డాక్టర్ మిశ్ర వివరించారు.


## ఆ దేశంలో తొలి ఏటీఎం..

### ప్రారంభోత్సవానికి ఏకంగా ప్రధానే వచ్చి..




**న్యూఢిల్లీ :** మన దేశంలో ఏటీఎం ప్రారంభించాలంటే ఏ బ్రాంచి మేనేజరో, ఇతర అధికారో వెళ్తారు. కానీ, పసిఫిక్ సముద్రంలోని ఓ ద్వీప దేశంలో దీని ప్రారంభోత్సవానికి.. ఏకంగా ప్రధానే హాజరయ్యారు. పెద్ద కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఎందుకంటే ఆ దేశంలో అదే తొలి ఏటీఎం మరి. అదే తువాలు దేశం. ఇది ఆస్ట్రేలియా–హవాయి మధ్య తొమ్మిది ద్వీపాలతో కలిసి ఏర్పడింది. దాదాపు 11,200 మంది జనాభాతో 10 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఈ దేశం ఉంది. ఇక్కడ ఏప్రిల్ 15న తొలి ఏటీఎం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాని ఫెలెటి టెయో స్వయంగా హాజరయ్యారు. దేశ చరిత్రలో ఇది చెప్పుకోదగ్గ మైలురాయిగా అభివర్ణించారు. ఇది దేశానికి గొప్ప విజయమని.. మార్పునకు అవసరమైన కీలక స్విచ్ అని వక్తలు అభివర్ణించారు. పసిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ దీని తయారీకి నేషనల్ బ్యాంక్ ఆఫ్ తువాలుకు సాయం చేసింది. ఇటీవల కాలంలో సముద్ర మట్టాలు పెరిగి తమ భూభాగం కనుమరుగు అవుతుండటంతో తువాలు రెండేళ్ల క్రితం కీలక నిర్ణయం తీసుకుంది. భావి తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా డిజిటల్ దేశంగా మారేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ఈ దీవి రాజధాని ప్రాంతం ఇప్పటికే 40 శాతం సముద్రంలో కలిసిపోయింది. ఇదిలాగే కొనసాగితే ఈ దశాబ్దం చివరికి పూర్తిగా కనుమరుగు కావడమే కాకుండా, ప్రపంచంలో గ్లోబల్ వార్మింగ్‌కు బలయ్యే తొలి ద్వీపం ఇదే కానుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో తువాలు కనుమరుగైనా.. మెటావర్స్ సాంకేతికత ద్వారా తమ దేశ ప్రకృతి అందాలు, ప్రజల జీవనశైలిని పర్యాటకులు చూసేలా ఏర్పాట్లు చేసుకుంది.

## యూఎస్‌లో అత్యధికంగా భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు : కాంగ్రెస్



**దిల్లీ:** అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియజేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

## బెంగాల్‌లో ఆందోళనలపై బంగ్లా వ్యాఖ్యలు

### తోసిపుచ్చిన భారత్



**బెంగాల్ :** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనలకు దిగిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలపై బంగ్లాదేశ్‌కు చెందిన ఒక అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత విదేశాంగ శాఖ స్పందించింది. అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడానికి బదులు బంగ్లా తమ దేశంలోని మైనార్టీల హక్కులను కాపాడటంపై దృష్టి సారించాలని విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హితవు పలికారు. విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈవిధంగా బదులిచ్చారు. బెంగాల్‌లోని పరిస్థితులపై బంగ్లాదేశ్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం ఇటీవల మాట్లాడారు. భారత్‌లోని మైనారిటీలను రక్షించేందుకు అక్కడి కేంద్రంతో పాటు పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపైన తాజాగా జైస్వాల్ స్పందిస్తూ.. 'పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఘటనలకు సంబంధించి బంగ్లా అధికారులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. వారి వ్యాఖ్యలు అర్థరహితమైనవి. ఆ దేశంలోని మైనారిటీలపై జరుగుతున్న హింస గురించి భారత్ తన ఆందోళనను తెలుపుతోంది. ఈక్రమంలో వారు తిరిగి మాపై ఇలాంటి నిందలు వేయడం మానుకోవాలి. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి బదులు వారు తమ సొంత దేశంలో మైనారిటీల హక్కులను కాపాడటంపై దృష్టిసారిస్తే మంచిది' అని పేర్కొన్నారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హూగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈక్రమంలోనే ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పుపెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసం చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని, వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.



## హూతీలకు నౌకల సమాచారం ఇస్తోంది చైనా ఉపగ్రహాలా?

**చైనా :** చైనా సైన్యం కోసం పనిచేసే ఓ శాటిలైట్ కంపెనీ ఎర్ర సముద్రంలోని అమెరికా యుద్ధ నౌకల సమాచారాన్ని హూతీ రెబల్స్‌కు చేరవేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ అధికారులు ఓ ఆంగ్ల పత్రికకు వెల్లడించారు. ఈ చర్యలు అమెరికా ప్రయోజనాలపై ప్రత్యక్షంగా దాడి చేయడంతో సమానమని హెచ్చరించారు. చైనాకు చెందిన చాంగ్ గువాంగ్ శాటిలైట్ టెక్నాలజీ అనే ప్రైవేటు సంస్థ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కోసం పనిచేస్తోంది. ఇదే సంస్థ అమెరికా యుద్ధ నౌకలకు సంబంధించిన ఇంటెలిజెన్స్‌ను చిత్రాలతో సహా హూతీలతో పంచుకుంటోందనే ఆరోణలున్నాయి. "ఈ విషయాన్ని మేము ప్రైవేటుగా చాలా సార్లు చైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. హూతీలకు సాయం చేయడంలో ఆ సంస్థ పాత్రను వివరించాం. అయినా.. చైనా మా మాటలను పెడచెవిన పెట్టింది. చైనా ప్రభుత్వం, అక్కడి కంపెనీలు ఏమి చేస్తున్నాయనే దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి కానీ.. ఏమి చెబుతున్నాయన్న దాని ఆధారంగా ఉండకూడదని మా భాగస్వాములకు సూచిస్తున్నాం' అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టమ్మీ బ్రూస్ పేర్కొన్నారు. హూతీ వంటి విదేశీ ఉగ్రసంస్థకు ఎవరైనా సాయం చేస్తే తాము చూస్తూ ఊరుకోమని ఆమె హెచ్చరించారు. చైనా తరచూ తనను తాను శాంతి దూతగా చెప్పుకొంటుందని.. కానీ, రష్యా, ఉత్తర కొరియా, ఇరాన్ ప్రభుత్వాలకు ఆర్థిక, సాంకేతిక సాయం అందిస్తుందని ఎద్దేవా చేశారు. ఈ ఆరోపణలపై వాషింగ్టన్‌లోని చైనా దౌత్య కార్యాలయ ప్రతినిధి లియూ పెంగ్యూ మాట్లా డుతూ.. తమకు ఈ విషయంపై తగిన సమాచారం లేకపోవడంతో ఎటువంటి వ్యాఖ్యలు చేయలేమని పేర్కొన్నారు. ఇక ఆరోపణలు ఎదుర్కొంటున్న చాంగ్ గువాంగ్ శాటిలైట్ టెక్నాలజీ (సీజీఎస్‌టీఎల్) నుంచి కూడా ఎటువంటి స్పందన లేదు. సీజీఎస్‌టీఎల్ గతంలో రష్యాకు చెందిన కిరాయి సైన్యం వాగ్నర్‌కు కూడా ఇంటెలిజెన్స్ అందించినట్లు ఆరోపణలు ఎదుర్కొంది. నాడు అమెరికా ఈ సంస్థపై ఆంక్షలు విధించింది. ఈ కంపెనీని 2014లో ప్రారంభించారు. ప్రస్తుతం సీజీఎస్‌టీఎల్‌కు చెందిన 100 ఉపగ్రహాలు కక్ష్యలో ఉన్నాయి. వీటి సంఖ్య 2025 చివరి నాటికి 300కు చేర్చే అవకాశం ఉంది. అప్పుడు ప్రపంచంలోని ఏ ప్రదేశాన్ని అయినా ప్రతి పదినిమిషాలకోసారి ఫొటోలు తీసే సామర్థ్యం లభిస్తుంది.




## పోర్టులపై తప్పుడు విధానాలు ఆపండి

### అమెరికాను హెచ్చరించిన చైనా

**చైనా :** తమ దేశాన్ని దెబ్బతీసేలా అమెరికా పావులు కదపడాన్ని చైనా తప్పుపట్టింది. తాజాగా డ్రాగన్‌తో సంబంధాలున్న నౌకలు అగ్రరాజ్య పోర్టులను సందర్శిస్తే భారీగా ఛార్జీలు విధించాలని భావించడం అన్ని వర్గాలకు నష్టదాయకమని ఆ దేశ విదేశాంగ శాఖ పేర్కొంది. "ఆ నిర్ణయంతో ప్రపంచ వ్యాప్తంగా షిప్పింగ్ ధరలు గణనీయంగా పెరుగుతాయి. ప్రపంచ ఉత్పత్తి రంగాన్ని, పంపిణీ వ్యవస్థలను మందగించేలా ఇది చేస్తుంది. అమెరికాలోని నౌకా నిర్మాణ పరిశ్రమను బలోపేతం చేయాలన్న వారి వ్యూహం ఫలించదు. బహుళపక్ష నిబంధనలు, వాస్తవాలను అమెరికా గౌరవించాలని కోరుతున్నాను. తప్పుడు విధానాలను అవలంభించడం తక్షణమే ఆపేయాలి. మా దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకునేందుకు చట్టబద్ధంగా అవసరమైన చర్యలను తీసుకుంటాం" అని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. బీజింగ్‌తో సంబంధాలున్న నౌకలు తమ పోర్టులను సందర్శిస్తే భారీగా లెవీ వసూలుచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ట్రంప్ కార్యవర్గం తెలిపింది. బ్లూమ్‌బెర్గ్ కథనం ప్రకారం.. చైనాలో తయారైన, ఆ దేశానికి చెందిన నౌకలు అమెరికా రేవు వద్దకు వస్తే.. వాటిల్లో ఉన్న మొత్తం సరుకు ఛార్జీలు వసూలు చేస్తామన్నారు. చైనాలో నౌకా నిర్మాణ రంగంతో అమెరికా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందా..? అనే అంశంపై గతంలో బైడెన్ కార్యవర్గం దర్యాప్తునకు ఆదేశించింది. దాని ఆధారంగా తాజా ప్రతిపాదనలను ట్రంప్ సర్కారు తెరపైకి తెచ్చింది. "అమెరికా ఆర్థిక వ్యవస్థ భద్రతకు, స్వేచ్ఛా వాణిజ్యానికి నౌకలు, నౌకాయానం అత్యంత కీలకమైనవి. ఈ రంగంలో చైనా ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ట్రంప్ కార్యవర్గం చర్యలు ప్రారంభించింది. అమెరికా పంపిణీ వ్యవస్థకు ఉన్న ముప్పులను గుర్తించి పరిష్కారాలు చూపుతుంది. దేశీయంగా నౌకా నిర్మాణ రంగానికి డిమాండ్ పెంచుతుంది" అని అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ జెమిసన్ గ్రీర్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌తో చర్చల్లో పురోగతి : రష్యా



**ఉక్రెయిన్ :** ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న శాంతి చర్చల్లో పురోగతి సాధించినట్లు రష్యా వర్గాలు పేర్కొన్నాయి. క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. యుద్ధాన్ని ఆపలేకపోతే.. శాంతి ప్రక్రియ నుంచి వైదొలగుతామని అమెరికా హెచ్చరించిన విషయాన్ని విలేకర్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అయితే దానిపై వాషింగ్టన్‌నే ప్రశ్నించాలని సూచించారు. "సంక్షోభ పరిష్కారానికి రష్యా కట్టుబడి ఉంది. అదే సమయంలో మా ప్రయోజనాలు కాపాడుకుంటాం. దీనిని ఇక ముందు కూడా కొనసాగిస్తాం. కొంత పురోగతి సాధించామని నమ్ముతున్నాం. కొన్ని డెవలప్‌మెంట్లు జరిగాయి. కానీ, కొన్ని సంక్లిష్ట అంశాలపై చర్చలు జరగాల్సి ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇంధన మారటోరియం ముగిసి నెల గడిచినా.. అధ్యక్షుడు పుతిన్ నుంచి దేశ వైఖరిలో మార్పును సూచిస్తూ ఎటువంటి ఆదేశాలు రాలేదన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించడం సాధ్యంకాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చి చెప్పారు. పశ్చిమాసియాకు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో కలిసి ఆయన ఐరోపా, ఉక్రెయిన్ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



# ఆర్సీబీ హ్యాట్రిక్ తప్పలేదు

## స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో పంజాబ్ గెలుపు

**బెంగళూరు:** ఐపీఎల్-18లో బయటి వేదికల్లో విజయాల మీద విజయాలు సాధిస్తున్న బెంగళూరు.. సొంతగడ్డపై మాత్రం తేలిపోతోంది. చిన్నస్వామి స్టేడియంలో ఆ జట్టు వరుసగా మూడో ఓటమి రుచి చూసింది. వర్షం వల్ల 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో పరాజయం చవిచూసింది. యుజ్వేంద్ర చాహల్ (2/11), మార్కో యాన్సెన్ (2/10), అర్ష్‌దీప్ సింగ్ (2/23), హర్‌ప్రీత్ బ్రార్ (2/25) విజృంభించడంతో మొదట బెంగళూరు 9 వికెట్లకు 95 పరుగులే చేసింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్‌బీ 26 బంతుల్లో 5ఐ4, 3ఐ6) మెరుపుల్లేకుంటే బెంగళూరు పరిస్థితి ఘోరంగా ఉండేదే. అనంతరం హేజిల్‌వుడ్ (3/14), భువనేశ్వర్ (2/26) సత్తా చాటడంతో ఛేదనలో పంజాబ్ కూడా కష్టపడింది. అయితే నేహాల్ వధేరా (33 నాటౌట్‌బీ 19 బంతుల్లో 3ఐ4, 3ఐ6) కీలక ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. తేలికే అనుకుంటే..: చిన్న లక్ష్యమే కదా.. పంజాబ్ విధ్వంసక ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ ఆర్యలే పని పూర్తి చేసేస్తారనుకుంటే.. ఛేదన అంత తేలిగ్గా సాగలేదు. వీళ్లిద్దరూ ఇన్నింగ్స్‌లను మెరుగ్గానే ఆరంభించినప్పటికీ పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ఇలా షాట్లకు దిగారో లేదో అలా ఔటైపోయారు. ప్రభ్‌సిమ్రన్ (13)ను భువనేశ్వర్, ప్రియాంశ్ (16)ను హేజిల్‌వుడ్ పెవిలియన్ చేర్చారు. శ్రేయస్ అయ్యర్ (7), ఇంగ్లిస్ (14)లను సైతం హేజిల్‌వుడ్ ఎక్కువసేపు నిలవనీయలేదు. 8 ఓవర్లకు పంజాబ్ 53/4కు చేరుకుంది. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై 6 ఓవర్లలో 43 పరుగులు చేయాల్సి రావడంతో ఆర్సీబీలో ఆశలు చిగురించాయి. కానీ ఆరంభంలో కొంత ఇబ్బంది పడ్డ నేహాల్ వధేరా.. తర్వాత భారీ షాట్లు ఆడి బెంగళూరు ఆశలపై నీళ్లు చల్లాడు. మ్యాక్స్‌వెల్ స్థానంలో ఈ మ్యాచ్ ఆడిన స్టాయినిస్.. 13వ ఓవర్ తొలి బంతికి సిక్సర్ బాది మ్యాచ్‌ను ముగించాడు. బెంగళూరు విలవిల: మొదట వర్షం వల్ల మ్యాచ్ బాగా ఆలస్యంగా ఆరంభమైంది. ఒక దశలో మ్యాచ్ పూర్తిగా రద్దవుతుందేమో అన్న సందేహాలు కలిగాయి. కానీ వర్షం ఆగడంతో రాత్రి 9.50కి ఆట మొదలైంది. అప్పటిదాకా చినుకులతో తడిసిన స్టేడియాన్ని తమ బ్యాటర్లు పరుగులతో ముంచెత్తుతారని అభిమానులు ఆశిస్తే.. టపటపా పడ్డ వికెట్లతో దిమ్మదిరిగిపోయింది. బంతి బ్యాట్ మీదికి రాకపోవడం, ఔట్ ఫీల్డ్ మరీ నెమ్మదిగా ఉండడంతో షాట్లు ఆడడం చాలా కష్టమైంది. ఈ స్థితిలో ఆచితూచి ఆడాల్సిన బ్యాటర్లు.. బంతిని పదే పదే గాల్లోకి లేపి వికెట్లు ఇచ్చేశారు. తొలి బంతికి ఫోర్ కొట్టిన సాల్ట్ (4).. నాలుగో బంతికే ఔటైపోయాడు. అతణ్ని ఔట్ చేసిన అర్ష్‌దీప్.. తన తర్వాతి ఓవర్లో కోహ్లి (1)ని బుట్టలో వేశాడు. కెప్టెన్ రజత్ పాటీదార్ (23) ఓ ఎండ్‌లో నిలిచినా.. అతడికి సహకరించేవారే కరవయ్యారు. లివింగ్‌స్టన్ (4) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. స్పిన్నర్ చాహల్ వచ్చాక ఆర్సీబీ బ్యాటర్ల పరిస్థితి ఇంకా ఇబ్బందికరంగా తయారైంది. 3 ఓవర్లలో 11 పరుగులే ఇచ్చిన ఈ లెగ్‌స్పిన్నర్.. జితేశ్ (2), రజత్‌ల వికెట్లు పడగొట్టాడు. అతడితో బంతిని పంచుకున్న యాన్సెన్ సైతం తన వంతుగా రెండు వికెట్లు ఖాతాలో వేసుకోవడంతో ఆర్సీబీ 42/7కు చేరుకుంది. దీంతో తన పేరిటే ఉన్న ఐపీఎల్ అత్యల్ప స్కోరు (49)ని బెంగళూరు బద్దలుకొడుతుందా అన్న సందేహాలు కలిగాయి. అయితే టిమ్ డేవిడ్.. ప్రతికూల పరిస్థితుల్లో మెరుపు షాట్లు ఆడి ఆ ప్రమాదం తప్పించడమే కాక, జట్టుకు పోరాడే స్కోరు సాధించిపెట్టాడు. హర్‌ప్రీత్ బ్రార్ వేసిన చివరి ఓవర్లో డేవిడ్ హ్యాట్రిక్ సిక్సర్లు బాదడం విశేషం.

# డెడ్‌బాల్‌గా ప్రకటించాలి..

## తప్పు చేయకున్నా బౌలర్‌కు ఎందుకు ఆ శిక్ష: వరుణ్ చక్రవర్తి




ముంబయి ఇండియన్స్ ఖాతాలో మూడో విజయం. సన్‌రైజర్స్‌కు అయిదో ఓటమి. ఇప్పుడీ పరాజయ ంతో ఎస్ఆర్‌హెచ్ ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. 163 పరుగుల టార్గెట్‌ను కాపాడుకొనే క్రమంలో జీషన్ అన్సారి బౌలింగ్‌లో ఓపెనర్ ర్యాన్ రికెల్‌టన్ వికెట్ దొరికేదే. కానీ, ఆ బంతి నోబాల్ కావడంతో రికెల్‌టన్‌కు అవకాశం దొరికింది. వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్ గ్లవ్స్ స్టంప్స్ ముందుకుతీసుకురావడంతో నోబాల్‌గా ప్రకటించడం గమనార్హం. ఈ క్రమంలో జీషన్ అన్సారికి శిక్ష విధించడం సరైంది కాదంటూ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పందించాడు. "ఒకవేళ వికెట్ కీపర్ గ్లవ్స్ స్టంప్స్ ముందుకొస్తే.. దానిని డెడ్‌బాల్‌గా ప్రకటించాలి. కీపర్‌కు వార్నింగ్ ఇవ్వాలి. మళ్లీ ఇలా చేయకూడదని చెప్పాలి. దానిని నో బాల్‌గా ప్రకటించాల్సింది కాదు. ఫ్రీహిట్ ఇవ్వడం సరైంది కాదు. ఇందులో బౌలర్ పొరపాటు ఏముంది? దీని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నా. మీరందరూ అలా ఆలోచించాలని కోరుకుంటున్నా" అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ఇక అభిషేక్ నాయర్‌ను తప్పించడంపైనా వరుణ్ స్పందించాడు. అతడితో కలిసి ఉన్న ఫొటోను షేర్ చేశాడు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయంటే?**

ఎంసీసీ 27.3 కోడ్ ప్రకారం.. వికెట్ కీపర్ చేతులు బంతి స్టంప్స్‌ను దాటేవరకూ వెనకనే ఉండాలి. ఒకవేళ వికెట్ కీపర్ కాస్త ముందుగానే కదిలినా అది చట్ట ప్రకారం తప్పిదమే అవుతుంది. అప్పుడు అంపైర్ బంతిని 'నో బాల్'గా ప్రకటిస్తారు. ఇప్పుడు రికెల్‌టన్ విషయంలోనూ ఇదే జరిగింది. ఔటైనట్లు భావించిన అతడు డగౌట్‌కు వెళ్లిపోయాడు. మళ్లీ వెనక్కి పిలిపించి ఆడించారు. దీంతో వరుణ్ చక్రవర్తి 'క్రీడాస్ఫూర్తి' అంశాన్ని తెరపైకి తీసుకొచ్చాడు. బౌలర్‌కు అన్యాయం జరగడం సరైంది కాదనే అభిప్రాయం వ్యక్తంచేశాడు.

## కుమార్తె పేరు చెప్పిన కేఎల్ రాహుల్.. అర్థమేంటో తెలుసా..?



టీమ్ఇండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ పుట్టిన రోజు నేడు. పలువురు క్రికెటర్లు, అభిమానులు అతడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని రాహుల్, నటి అతియా శెట్టి దంపతులు ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. ఇటీవలే తమ జీవితాల్లోకి వచ్చిన తమ గారాలపట్టిని ప్రపంచానికి పరిచయం చేసిన ఈ జంట.. ఆమె పేరును ప్రకటించింది. తమ కుమార్తెకు ఇవారా అని పేరు పెట్టినట్లు చెప్పారు. చిన్నారిని ఎత్తుకున్న ఫొటోను షేర్ చేసిన రాహుల్ దంపతులు.. "మా బేబీ గర్ల్.. మా ప్రపంచం. ఇవారా – భగవంతుడి కానుక" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం నెట్టింట ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. రాహుల్, అతియాకు అభిమానులు మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 'ఇవారా' అనేది సంస్కృత మూలాలున్న పేరు. దేవుడిచ్చిన ప్రసాదంగా అభివర్ణిస్తూ.. కవిత్వాల్లో ఎక్కువగా ఈ పేరును ఉపయోగిస్తారు. రాహుల్ సతీమణి అతియా శెట్టి మార్చి 25న పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ప్రేమికులైన ఈ జంట 2023లో వివాహ బంధంతో ఒక్కటైంది. ప్రస్తుతం ఐపీఎల్‌లో రాహుల్ దిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భార్య ప్రసవం నేపథ్యంలోనే ఈ సీజన్‌లో దిల్లీ ఆడిన తొలి మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. ఇక, సునీల్‌శెట్టి వారసురాలిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన అతియా.. 'హీరో', 'ముబారకన్', 'మోతీచూర్ ఛక్నాచూర్'లో నటించారు.

# ఈపీఎఫ్‌ఓ 3.0 వచ్చేస్తోంది..

## కీలక వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి

**దిల్లీ:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థలో డిజిటల్‌గా కీలక మార్పులు చోటుచేసుకోబోతున్నాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. ఈపీఎఫ్ఓ 3.0తో 9 కోట్ల మంది చందాదారులకు ప్రయోజనం చేకూరనుందని వివరించారు. మే లేదా జూన్‌కల్లా కొత్త వెర్షన్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ మేరకు ప్రముఖ వార్తా సంస్థ 'పీటీఐ'కిచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలు పంచుకున్నారు. ఈపీఎఫ్ఓ వెర్షన్ 3.0తో సేవలు మరింత సులభతరం కానున్నాయనని చెప్పారు. ఆటో క్లెయిమ్ సెటిల్‌మెంట్లు, డిజిటల్ కరెక్షన్లు, ఏటీఎం ద్వారా విత్‌డ్రా వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈపీఎఫ్ఓను మరింత సౌకర్యంగా, సమర్థంగా తీర్చిదిద్దడమే ఈ మార్పుల వెనుక ముఖ్య ఉద్దేశమని వివరించారు. క్లెయిమ్‌లు, కరెక్షన్ల కోసం ఫారాలు నింపడం, కార్యాలయాల చుట్టూ తిరగడం వంటి ఇబ్బందులు ఈ కొత్త వెర్షన్‌తో తొలగబోతున్నాయని మాండవీయ తెలిపారు. వేగవంతమైన సెటిల్‌మెంట్ల వల్ల డబ్బులు వారి వారి బ్యాంక్ ఖాతాల్లో త్వరగా జమ అవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం 27 లక్షల కోట్ల విలువైన నగదు నిల్వలను ఈపీఎఫ్ఓ కలిగి ఉందని, ఈ మొత్తానికి ప్రభుత్వ హామీతో పాటు 8.25 శాతం వడ్డీని అందిస్తోందని చెప్పారు. సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ సిస్టమ్ వల్ల ఇప్పటికే దేశంలోని ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ పొందే వెసులుబాటు కల్పించామని, దీనివల్ల 78 లక్షల మందికి ప్రయోజనం కలుగుతోందని వివరించారు. అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవన్ బీమా యోజన, శ్రామిక్ జన్‌ధన్ యోజన వంటి పెన్షన్ పథకాలన్నింటినీ ఏకీకృతం చేసి పెన్షన్ కవరేజీని క్రమబద్ధీకరించడం, బలోపేతం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందన్నారు.



# ధర పెరిగినా తగ్గేదేలే..

## మార్చిలో 192% పెరిగిన పసిడి దిగుమతులు



దిల్లీ: ఓవైపు బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నా దీనిపై మోజు మాత్రం తగ్గడం లేదు. ఆ స్థాయిలో దేశంలో బంగారం దిగుమతులు పెరుగుతున్నాయి. తాజాగా మార్చి నెలకు సంబంధించిన గణాంకాలను వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసింది. అంతకుముందు నెలతో పోలిస్తే దిగుమతుల విలువ 191.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు రూ.38 వేల కోట్లు అన్నమాట. దిగుమతులు భారీగా పెరగడంతో అదే స్థాయిలో ద్రవ్యలోటు పెరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మార్చి మధ్య సుమారు 58 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి అయ్యింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 45.54 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే 27.27 శాతం మేర ఈ పెరుగుదల నమోదైంది. ఈ స్థాయిలో దిగుమతులు పెరుగుదల బంగారంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల విలువ పెరుగుతోంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి పసిడి ధర దేశ రాజధాని దిల్లీలో రూ.98 వేలు పైనే పలుకుతోంది. ఇటీవల పెరుగుదలకు అమెరికా అధ్యక్షుడు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలే కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. ఇక వెండి దిగుమతులు మాత్రం 85 శాతం మేర తగ్గి 119.3 మిలియన్ డాలర్లుగా నమోదైనట్లు వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.24 శాతం మేర తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. భారత్ దిగుమతి చేసుకుంటున్న బంగారంలో 40 శాతం వాటాతో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో ఉంది. యూఏఈ 16 శాతం, దక్షిణాఫ్రికా 10 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలోకి దిగుమతయ్యే మొత్తం దిగుమతుల్లో దీని వాటా 8 శాతం అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. టన్నుల్లో చూసుకుంటే 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 795.32 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 757.15 టన్నులకు తగ్గింది. ఫిబ్రవరి నెలలో 62 శాతం మేర తగ్గగా.. అంతకుముందు జనవరిలో 40.8 శాతం, 2024 డిసెంబర్‌లో 55.39 శాతం మేర దిగుమతులు పెరగడం గమనార్హం. ప్రస్తుతం చైనా తర్వాత రెండో అతిపెద్ద దిగుమతిదారుగా భారత్ ఉంది. ముఖ్యంగా జువెలరీ ఇండస్ట్రీ నుంచి డిమాండ్ కొనసాగుతోంది.

## యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ.. ఆ వార్తలను కొట్టిపారేసిన కేంద్రం



యూపీఐ లావాదేవీలపై జీఎస్టీ విధించబోతున్నారంటూ వచ్చిన వార్తలను కేంద్రం ఖండించింది. రూ.2000 పైబడి జరిపే లావాదేవీలపై జీఎస్టీ వేసేందుకు కేంద్రం సిద్ధమవుతోందంటూ వచ్చిన వార్తలు పూర్తి అవాస్తవం అని పేర్కొంది. ఈ మేరకు ఆర్థికమంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. యూపీఐ చెల్లింపులపై జీఎస్టీ అంటూ ఈ ఉదయం నుంచి కొన్ని వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల్లో ఈ తరహా ప్రచారం జోరుగా సాగుతున్న వేళ దీనిపై స్పందించింది. "రూ.2 వేలు విలువ దాటిన లావాదేవీలపై జీఎస్టీ విధించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందంటూ కొన్ని మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. అవన్నీ పూర్తి అవాస్తవం. తప్పుదోవ పట్టించేవి. వాటికి ఎలాంటి ఆధారం లేదు. ప్రభుత్వం ముందు అలాంటి అంశం ఏదీ పరిశీలనలో లేదు" అని కేంద్రం స్పష్టతనిచ్చింది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను మరింత ప్రమోట్ చేయడం తమ ముఖ్య ఉద్దేశమని వివరించింది.

## మే 1 నుంచి శాటిలైట్ టోల్ విధానం : కేంద్రం క్లారిటీ

**దిల్లీ:** శాటిలైట్ ఆధారిత టోల్ విధానం అమలుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మే 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. ప్రస్తుత ఫాస్టాగ్ ఆధారిత టోల్ విధానం స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచే అమలు చేయబోతున్నారంటూ కొన్ని మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. దీనిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం.. ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపే అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఏఎన్‌పీఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. అంటే ఏఎన్‌పీఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే.. వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేస్తారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు. ఎప్పటి నుంచి అమలు చేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ శాఖ తెలిపింది.

## 2025 టీవీఎస్ అపాచీ ఆర్ఆర్ 310 మోడల్ విడుదల



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ 2025 అపాచీ ఆర్ఆర్ 310ను లాంచ్ చేసింది. అపాచీకి 20 ఏళ్లు పూర్తి చేసుకుని 60 లక్షల మైలురాయిని ఇటీవల అందుకున్న ఈ సంస్థ.. తాజాగా ఓబీడీ-2బి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. దీని ధర రూ.2,77,999 (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. కొత్త అపాచీ 312సీసీ రివర్స్ ఇన్‌క్లైయిన్డ్ డీఓహెచ్‌సీ ఇంజిన్‌తో తీసుకొచ్చారు. ఇది 38పీఎస్ పవర్‌ను, 29ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 6 స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. ట్రాక్, స్పోర్ట్, అర్బన్, రెయిన్ మోడ్‌లు ఉన్నాయి. 8 స్పోక్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. ఇందులో స్టాండర్డ్ వేరియంట్, కస్టమైజేషన్ ఆప్షన్‌తో కూడిన బిల్ట్-టు ఆర్డర్ వేరియంట్లు లభిస్తాయి. రెడ్ (వితౌట్ క్విక్ షిఫ్టర్) రూ.2,77,999బీ రెడ్ (వితౌట్ క్విక్ షిఫ్టర్) రూ.2,94,999బీ బాంబర్ గ్రే – రూ.2,99,999గా నిర్ణయించారు. బీటీఓ ఆప్షన్‌లో డైనమిక్ కిట్ రూ.18 వేలు, డైనమిక్ ప్రో కిట్ రూ.16వేలు, రేస్ రెప్లికా రూ.10వేలుగా నిర్ణయించారు.

ఆర్గాన్ న్యూస్
సినిమా / CINEMA
www. organnews.in
organ.today@gmail.com
@organnews

# భావోద్వేగాలు కట్టిపడేస్తున్నాయి



"తల్లీకొడుకుల మధ్య అనుబంధం... ఆ నేపథ్యంలో భావోద్వేగాలు ప్రేక్షకుల హృదయాల్ని తాకాయి. సినిమాకి లభిస్తున్న స్పందన ఎంతో సంతృప్తినిచ్చింది" అన్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి ముఖ్యభూమిక పోషించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. శుక్రవారమే విడుదలైన ఈ సినిమాకి లభిస్తున్న స్పందనపై చిత్రబృందం సంతృప్తి వ్యక్తం చేస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించింది. కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "పొద్దున్నే మా అబ్బాయి సినిమా చూసి...'ఇలాంటి సన్నివేశాల్ని భారతీయ తెరపై ఎప్పుడూ చూడలేదు. గర్వంగా ఉంది నాన్నా' అన్నాడు. ఆ స్పందన నన్ను షాక్‌కి గురిచేసింది. ఈ కథని ప్రదీప్ నా దగ్గరికి తీసుకొచ్చినందుకు, అమ్మ విజయశాంతితో కలిసి నటించినందుకు ఆనందంగా ఉంది. శ్రీకాంత్ పాత్రకి లభిస్తున్న స్పందన చాలా బాగుంది. ప్రతి విభాగం అద్భుతమైన పనితీరుని కనబరిచింది" అన్నారు. నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ "కుటుంబమంతా కలిసి చూడదగ్గ ఈ సినిమాకి ప్రారంభ వసూళ్లు చాలా బాగున్నాయి" అన్నారు. మేం ఎవరికీ చేరువకావాలని అనుకున్నామో ఆ ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చిందని చెప్పారు దర్శకుడు. చాలాకాలం తర్వాత థియేటర్లు హౌస్‌ఫుల్‌గా కనిపిస్తున్నాయని చెప్పారు నిర్మాతలు.

# రామాయణ 2 కోసం..

కథానాయకుడు యశ్ నిర్మిస్తున్న బహుభాషా చిత్రాల్లో 'టాక్సిక్'తో పాటు 'రామాయణ' ఉన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తుండగా.. రావణుడి పాత్రను యశ్ పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా తొలి భాగం చిత్రీకరణ ముగింపు దశకు చేరుకోగా.. ఇప్పుడు రెండో భాగానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. మే నెలాఖరు నుంచి 'రామాయణ: పార్ట్ 2' చిత్రీకరణ మొదలు కానుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో తొలుత సీత పాత్రకు సంబంధించి అశోక వనం ఎపిసోడ్స్ చిత్రీకరిం చనున్నారని.. జూన్ నుంచి రణ్‌బీర్‌పై రాముడి పాత్రకు సంబంధించిన సన్నివేశాలు తెరకెక్కిస్తారని తెలిసింది. అలాగే వీళ్లిద్దరిపై రెండు పాటల్ని కూడా చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్ర తొలి భాగం వచ్చే ఏడాది దీపావళికి రానుండగా.. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది.



# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.



# గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌలేతా... ఆఫ్ స్కీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఓక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.



# ప్రియురాలు వదిలేసిందని ప్రియుడు సైబర్ నేరగాడిగా మారితే...!


ప్రస్తుతం సమాజంలో తరచూ వినపడుతున్న మాట 'నా ఫోన్ హ్యాక్ అయ్యింది'. ఇలా జరగ్గానే అందరూ భయపడుతుంటారు. అసలు చేసింది ఎవరు? ఎందుకు చేశారు? ఇలా ఎన్నో ప్రశ్నలు వెంటాడుతుంటాయి. కళ్లకు కనిపించకుండానే దాడి చేస్తూ డబ్బులు దోచేయడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రేమించిన యువతి దక్కలేదని కొందరు యువకులు సైబర్ నేరగాళ్లుగా మారి ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఓ యువకుడి కథే 'ఐ యామ్ కాథలన్'.

**కథాంశం:** విష్ణు (నస్లేన్ గఫూర్) ఇంజినీరింగ్ విద్యార్థి. కాలేజీ రోజుల్లో శిల్ప (అనిష్మా)ను ప్రేమిస్తాడు. ఇంజినీరింగ్ బ్యాక్‌లాగ్‌లు క్లియర్ చేయకుండా ఉన్న విష్ణు ఎంత చెప్పినా మారకపోవడంతో తన నుంచి దూరంగా వెళ్లాలనుకుంటుంది శిల్ప. చదువు పూర్తయిన వెంటనే తన తండ్రి చాకో పెరియాడన్ (దిలీశ్ పోతన్) ప్రైవేట్ బ్యాంక్‌లో చేరుతుంది. ఓ రోజు వీరిద్దరి ప్రేమ విషయం శిల్ప తండ్రికి తెలుస్తుంది. దీంతో ఆయన విష్ణును కొట్టి, బెదిరిస్తాడు. ఈ అవమానం భరించలేని విష్ణు ఏం చేశాడు? 'రాయల్ పెరియాడన్' అనే బ్యాంక్‌ను హ్యాక్ చేసింది ఎవరు? అసలు శిల్ప, విష్ణును ఎందుకు వదిలేయాలనుకుంది? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే 'ఐ యామ్ కాథలన్' సినిమా చూడాల్సిందే. 'ప్రేమలు' ఫేమ్ యువ నటుడు నస్లేన్ గఫూర్, నటి అనిష్మా ప్రధాన పాత్రల్లో నటించారు. టెక్నో క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. పాల్ వర్గీస్ నిర్మించారు. లిజోమోల్ జోష్, వినీత్ వాసుదేవన్, సజిన్ చెరుకైల్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం గతేడాది విడుదలై విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ప్రసారం అవుతుంది. ప్రేమించిన అమ్మాయి తండ్రి అవమానించాడని అతనిపై ప్రతీకారం తీర్చుకునే యువకుడిగా కనిపిస్తూ సినీప్రియులను ఆకట్టుకున్నారు నస్లీన్. టాలెంట్ ఉండి కూడా ఇంజినీరింగ్‌లోని బ్యాగ్‌లాగ్‌లు క్లియర్ చేయకుండా.. ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ తప్పుడు దారుల్లో పయనించే నేటి యువతరం జీవితాలను కళ్లకు కట్టినట్టు చూపించడంలో ఈ సినిమాకు మంచి మార్కులే పడ్డాయి. ఈ చిత్రంలో నటీనటులు భావోద్వేగాలు సహజంగా పండించారు. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు నవ్విస్తాయి. టెక్ సంబంధిత విషయాలు ఎక్కువగా ఇష్టపడే వారికి ఈ సినిమా కనెక్ట్ అవుతుంది. సైబర్ క్రైమ్ అంశాన్ని సూక్ష్మంగా చర్చించిన ఈ సినిమా సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది.

# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది

## నటుడు మంచు మనోజ్ వెల్లడి

మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోన్రూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.




Edited,Printed, Published and Owned by DHANDYALA RAVI KUMAR, Printed at Gayathri Printers, Plot no: 69 to 75, 4th Line, IDA, Khanapuram, Khammam -507002.Telangana.
EDITOR: DHANDYALA RAVI KUMAR. RNI NO: APTEL/2008/26868. Ph: 9848156178, mail: organ.today@gmail.com , website : www.organnews.in